Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 49 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం15-2-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375




◆ తెలుగు రాష్ట్రాలను భయపెడుతున్న

గులియన్ బారే సిండ్రోమ్.. 25 ఏళ్ల మహిళ మృతి!

## తెలుగు రాష్ట్రాలను భయపెడుతున్న

# మరో మహమ్మారి

ప్రస్తుతం దేశంలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు "గులియన్ బారే సిండ్రోమ్..'ఇది ఒక నరాల వ్యాధి. ఈ వ్యాధిని మొదటగా మహారాష్ట్రలో గుర్తించారు. ఈ వ్యాధితో తెలంగాణలో తొలి మరణం నమోదు అయింది. తాజాగా ఈ వ్యాధి ఏపీలో కూడా ప్రవేశించింది. ఏపీలో ప్రస్తుతం 17 గులియన్ బర్రె సిండ్రోమ్ (జీబీఎస్) కేసులు నమోదు అయ్యినట్లు ఏపీ వైద్యారోగ్య శాఖ ప్రకటించింది. "గులియన్ బారే సిండ్రోమ్.." ఇంతవరకూ తెలుగు రాష్ట్రాలకు పరిచయమే లేని ఈ పేరు.. ఇప్పుడు వణికిస్తోంది. ఇప్పటికే తెలంగాణలో ఒకరిని బలి తీసుకున్న ఈ వ్యాధి..ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనూ టెన్షన్ పుట్టిస్తోంది. వరుసగా నమోదవుతున్న కేసులు..అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అసలేంటి ఈ "గులియన్ బారే సిండ్రోమ్"? కరోనాలా ఇది కూడా అంటు వ్యాధా..? వైద్యులు ఏమంటున్నారు..? తెలుసుకుందాం..!




2



## తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాలి


**- రేవంత్ రెడ్డి**

- దేవేందర్ గౌడ్ రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ ఉద్యమంపై సమగ్రమైన పుస్తకాలు రావాలన్న రేవంత్ రెడ్డి
- ఉద్యమంలో దేవేందర్ గౌడ్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని వెల్లడి
- రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు కుల గణన చేపట్టామన్న రేవంత్ రెడ్డి
- కులాల లెక్కలను పక్కాగా తేల్చామని స్పష్టీకరణ
- క్రమశిక్షణ కలిగిన సీఎంగా బాధ్యత తీసుకున్నానని వెల్లడి

2

## స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివాళ్లనైనా ముంచేస్తారు

**- సీఎం చంద్రబాబు**



**అమరావతి:** సీఎం చంద్రబాబు అందుబాటులో ఉన్న టీడీపీ నేతలతో అమరావతిలో సమావేశం అయ్యారు. నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, చింతమనేని ప్రభాకర్, అశోక్ బాబు, కేఎస్ జవహర్ లతో సమావేశం అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, టీడీపీ కార్యకర్తల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని

మిగతా 2లో

- అమరావతిలో టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం
- ఎమ్మెల్సీ ఎన్నికలు, టీడీపీ కార్యకర్తల సంక్షేమం తదితర అంశాలపై చర్చ
- నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని వెల్లడి


## రేవంత్ రెడ్డి ఆ విషయం మరిచిపోయినట్లున్నారు: మోదీ కులం వ్యాఖ్యలపై బండి సంజయ్

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ నుండి దారి మళ్లించే ప్రయత్నమని ఆరోపణ
- అందుకే మోదీ కులంపై చర్చను కోరుతున్నారన్న బండి సంజయ్
- గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే మోదీ ఓబీసీ జాబితాలో ఉన్నారని స్పష్టీకరణ
- రాహుల్ గాంధీ తాత పేరు ఫిరోజ్ గాంధీ అని మీకు తెలుసా అని ఎద్దేవా



**హైదరాబాద్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నుండి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారని, అందుకే ప్రధాన మంత్రి కులం గురించి రేవంత్ రెడ్డి చర్చిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి చేసిన పరిశోధన పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. 1994లో గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే నరేంద్ర మోదీ

మిగతా 2లో




2లో

## నోటా ఓట్ల శాతంలో క్రమేపీ క్షీణత

## పనిచేతగాక.. పనికిమాలిన మాటలు

- సీఎం రేవంత్ పై మండిపడ్డ హరీష్ రావు !
- రేవంత్ రెడ్డి తన దిగజారుడుతానాన్ని మరోమారు ప్రదర్శించారు.
- మా బహిష్కరణ నీ వల్ల కాదు..
- నీ నిష్క్రమణకు సమయం దగ్గర పడుతుంది.
- కుల సర్వే ఉత్త ఎన్నికల గిమ్మిక్కే. ఫెయిల్యూర్ మ్యాజిక్కే.

2లో





## ఆ కాపీ రైట్ ట్రంప్ వద్దే : మోడీ

**వాషింగ్టన్ :** ఈ పర్యటనలో భాగంగా మోడీతో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ భేటీ అయ్యారు. ఇద్దరి మధ్య వ్యాపారానికి సంబంధించిన చర్చలు, ఒప్పందాలు జరిగాయా ? అని మీడియా ప్రశ్నించింది. "నాకు ఎలాన్ మస్క్ చాలా కాలంగా తెలుసు. ఆయన కుటుంబంతో కలిసి వచ్చారు. కుటుంబ విషయాలే మేం మాట్లాడుకున్నాం. డీల్ అనే పదానికి కాపీ రైట్ ట్రంప్ వద్దే ఉంది" అని మోడీ చమత్కరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని నరేంద్రమోడీ పలు

మిగతా 2లో

## 19 లేదా 20న ఢిల్లీ సిఎం ప్రమాణ స్వీకారం



2లో

# తెలుగు రాష్ట్రాలను భయపెడుతున్న మరో మహమ్మారి

**హైదరాబాద్:** ఇప్పటికే బర్డ్‌ఫ్లూతో టెన్షన్ పడుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను మరింత భయపెడుతోంది గులియన్ బారే సింధ్రోమ్ మరో మాయదారి రోగం. ఇప్పటికే మహారాష్ట్ర, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో కలవరం పుట్టిస్తున్న ఈ జీబీఎస్.. ఇటీవల తెలంగాణకు ఎంటర్ అయింది. సిద్దిపేట జిల్లా సీతారాంపల్లికి చెందిన 25 ఏళ్ల మహిళ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందింది. ఇప్పుడు తాజాగా ఈ వ్యాధి ఏపీలో కూడా ప్రవేశించింది. ఏపీలో ప్రస్తుతం 17 గులియన్ బర్రె సింధ్రోమ్ (జీబీఎస్) కేసులు నమోదు అయ్యినట్లు ఏపీ వైద్యారోగ్య శాఖ ప్రకటించింది. విజయనగరం, విజయవాడ, అనంతపురంలో ఒక్కో కేసు చొప్పున నమోదు కాగా, కాకినాడలో 4, గుంటూరు, విశాఖలలో 5 చొప్పున జీబీఎస్ కేసులు నమోదయ్యాయి.

గుంటూరు జిల్లా కు గులియన్ బారే సింధ్రోమ్ బాధితులు క్యూ కడుతున్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో ఏడుగురు బాధితులకు చికిత్స కొనసాగుతోంది. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. గుంటూరు జిల్లాలో నాలుగు రోజుల్లోనే ఏడు జీబీఎస్ కేసులు నమోదయ్యాయి. కరోనా బాధితుల్లో ఎక్కువగా ఈ సింధ్రోమ్ కనిపిస్తోందని జీజీహెచ్ సూపరింటెండెంట్ తెలిపారు. అయితే ప్రజలు దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు.

కాళ్లు, చేతులు స్పర్శ కోల్పోయినట్టు అనిపిస్తే వెంటనే ఆస్పత్రికి రావాలని వైద్యాధికారులు సూచించారు. నాలుగు రోజుల్లో ఏడు కేసులు నమోదవడంతో ఏపీ ప్రభుత్వం కూడా అలర్ట్ అయింది. అయితే దీనిపై ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు..హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు. గుంటూరు GGHకు వెళ్లిన కృష్ణబాబు.. న్యూరాలజీ వార్డును పరిశీలించారు. చికిత్సకు అవసరమైన ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు..కృష్ణబాబు.

ఈ వైరస్ పేరు గులియన్ బారే సింధ్రోమ్. దీని బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా, పొత్తి కడుపు నొప్పి, జ్వరం, వాంతులు కావడం లాంటి లక్షణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ బ్యాక్టీరియా సోకుతుంది. ఈ వ్యాధి ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపైనే తీవ్ర ప్రభావం చూపుతుంది. నాడీ వ్యవస్థను ఈ వైరస్ దెబ్బతీస్తుంది. దీంతో రోగి పక్షవాతం బారిన పడతాడు. అయితే సకాలంలో వైద్యం అందితే ముప్పు ఉండదు.వ్యాధి సోకిన తొలి దశలోనే ఆస్పత్రిలో చేరితే.. 4 వారాల్లో కోలుకునే ఛాన్స్ ఉంటుంది. వ్యాధి ముదిరితే.. కోలుకోవడానికి దాదాపు 6 నెలలు పట్టొచ్చు. అత్యధిక శాతం మందిలో ఇన్‌ఫెక్షన్ మొదలైన ఒకటి రెండు వారాల తర్వాతే ఇది బయటపడుతుంది. అరుదుగా వాడే ఇన్‌ఫ్లూయెంజా, టెటనస్ టీకాల వంటివి కూడా గులియన్ బారే సింధ్రోమ్‌కు కారణం కావొచ్చు. అయితే, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని..కరోనాలా ఇది అంటువ్యాధి కాదని వైద్యులు చెబుతున్నారు. చికిత్సతో నయం చేయవచ్చని భరోసా ఇస్తున్నారు.

రోగనిరోధక శక్తిని నశింపచేసేలా జీబీఎస్ సింధ్రోమ్ విస్తరిస్తోందంటున్నారు వైద్యులు. అతిగా ఇన్ఫెక్షన్లు, వాక్సిన్‌లు, సర్జరీలు, ట్రామా, జన్యుపరంగానూ జీబీఎస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందంటున్నారు. మరోవైపు, ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత చికిత్సను అందిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల వ్యాక్సీన్లను అందుబాటులో ఉంచినట్టు తెలిపిన వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. జీబీఎస్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాలి: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాలని, ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నప్పటికీ ఒక కుటుంబమే పాల్గొన్నట్లు వక్రీకరించారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ ఎంపీ దేవేందర్ గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తకాన్ని హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంపై సమగ్రమైన పుస్తకాలు రావాలని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమంలో దేవేందర్ గౌడ్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని వ్యాఖ్యానించారు. ఆయన తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు ఆయన ఉద్యమించారని గుర్తు చేశారు. ఉద్యమం సమయంలో ప్రజలంతా 'టీజీ' అని రాసుకున్నారని, అందుకే 'టీఎస్'గా ఉన్న పేరును 'టీజీ'కి మార్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

నేను ఆఖరి 'రెడ్డి' ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదని, కానీ తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టేందుకు క్రమశిక్షణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యతను తీసుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుల గణన సందర్భంగా కులాల లెక్కలను పక్కాగా తేల్చామని, మా నాయకుడి ఆదర్శాన్ని నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు కూడా సిద్ధమేనని వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కుల గణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నా కోసమో, నా పదవి కోసమో కుల గణన చేయలేదన్నారు. కులాల లెక్కలను పక్కాగా తేల్చామని ఆయన అన్నారు. ఇదీ తన నిబద్ధత అన్నారు. కొందరు ఆరోపిస్తున్నట్లుగా కుల గణనలో ఎలాంటి పొరపాటు జరగలేదన్నారు. కుల గణన సర్వేను తప్పుబడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంటులో నిలదీశారని ఆయన అన్నారు. కుల గణన సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదని, ఆయన ముఖ్యమంత్రి అయ్యాక గుజరాత్‌లో తన కులాన్ని బీసీలోకి తీసుకువచ్చారని ఆయన అన్నారు. మోదీ పేరుకే బీసీ అని, వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులమే అని విమర్శించారు.కుల గణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చని అన్నారు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పవచ్చని అన్నారు. కుల గణన సర్వే రెండో విడత అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఇళ్ల ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి స్థలాలను వీలైనంత త్వరగా గుర్తించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

పాఠశాలల కోసం స్థలాల ఏర్పాటుపై ఆరా తీశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. స్థలాలు కేటాయించిన వెంటనే అనుమతులకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలకు కేటాయించిన స్థలాలు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని, అధికారులను ఆదేశించారు. అనువుగా లేనిచోట ప్రత్యామ్నాయ స్థలాలను చూడాలని అధికారులను ఆదేశించారు.

వారం రోజుల్లో దీనిపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. 105 స్థానాల్లో రెండేళ్లలో పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

# నోటా వోట్ల శాతంలో క్రమేపీ క్షీణత

**న్యూఢిల్లీ :** ఇవిఎంలలో 'పైవారు ఎవరూ కాదు' ఆప్షన్ 2013లో ప్రవేశపెట్టినప్పటి నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల్లో అత్యల్ప శాతం నమోదైనట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) డేటా వెల్లడించింది. నోటా ఆప్షన్‌ను మొదటిసారి 2014 లోకసభ ఎన్నికల్లో అమలులోకి తీసుకువచ్చారు. నిరుటి లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన డేటా ఉన్న పుస్తకం ఎన్నికల కమిషన్ 'అట్లాస్ 2024' ప్రకారం, గడచిన మూడు లోక్‌సభ ఎన్నికల్లో నోటా వోట్లలో క్రమంగా క్షీణత ఉన్నది. 2014లో 1.08 శాతంగా ఉన్న నోటా వోట్లు 2024 ఎన్నికల్లో 0.99 శాతానికి తగ్గాయి. వోట్ల శాతం స్వల్పంగా కనిపించినప్పటికీ, నోటా వోట్ల మొత్తం సంఖ్య, ముఖ్యంగా తక్కువ గెలుపు తేడాలు ఉన్న సీట్ల విషయంలో ఇప్పటికీ గణనీయంగానే ఉన్నది.

కొన్ని నియోజకవర్గాల్లో నోటా వోట్లు ఫలితాలను ప్రభావితం చేసి ఉండేవే. రాష్ట్రాల వ్యాప్తంగా నోటా వోట్ల పంపకం గణనీయమైన అంతరాన్ని ప్రదర్శిస్తోంది. ప్రాంతీయ రాజకీయ చిత్రాన్ని, వోటర్ల ప్రాధాన్యాలను, రాజకీయ పాత్ర స్థాయిలను అది ప్రతిబింబిస్తోంది. బీహార్ అత్యధిక నోటా వోట్ల వాటా (పర్సంటేజ్) 2.07 శాతాన్ని నమోదు చేయగా, దాద్రా నగర్ హవేలి, దామన్ డయ్యూ 2.06 శాతం, గుజరాత్ 1.58 శాతంతోఆ తరువాతి స్థానాల్లో నిలిచాయి. అందుకు భిన్నంగా నాగాలాండ్ కేవలం 0.21 శాతంతో నోటా వోట్ల అత్యల్ప వాటాను నమోదు చేసింది.

రాష్ట్రంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల పట్ల ప్రాధాన్యాన్ని లేదా బలమైన సమీకరణాన్ని అది సూచిస్తోంది.రాష్ట్రాల వ్యాప్తంగా అటువంటి భిన్న సరళులను రాజకీయ పోటీ, ప్రాంతీయ పార్టీల ప్రాముఖ్యం, ఒక్కొక్క ప్రాంతంలో మొత్తంగా వోటర్ల ప్రాథమ్యం వంటి అంశాలు ప్రభావితం చేసి ఉండవచ్చు. ఆ అంతరం విభిన్న మార్గాలను ఎత్తిచూపుతోంది. ఎన్నికల ప్రక్రియతో వోటర్ల ప్రమేయం, ఒక అభ్యర్థిని ఎంచుకోవడంలో క్రియాశీలకంగా పాల్గొనడం లేదా నిరసన లేక అసమ్మతి సూచనకు ఒక సాధనంగా నోటా వినియోగం ద్వారా వారి ప్రాధాన్యాల వ్యక్తీకరణను అది ప్రతిబింబిస్తోంది. 2013లో ప్రవేశపెట్టగా, ఇవిఎంలపై నోటా ఆప్షన్‌కు నల్ల క్రాస్‌తో ఒక బ్యాలట్ పత్రం రూపంలో సొంత చిహ్నం ఉంది.

సుప్రీం కోర్టు 2013 సెప్టెంబర్‌లో ఒక ఉత్తర్వు జారీ చేసిన అనంతరం వోటింగ్ ప్యానెల్‌పై చివరి ఆప్షన్‌గా ఇవిఎంలపై నోటా మీటను ఇసి చేర్చింది. సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వుకు ముందు, ఏ అభ్యర్థికీ వోటు వేయకూడదనుకునే వారికి ఫార్మ్ 49ఒను పూర్తి చేసే ఆప్షన్ ఉండేది.

అయితే, 1961 నాటి ఎన్నికల నిర్వహణ నిబంధనావళిలోని 49ఒ నిబంధన కింద పోలింగ్ కేంద్రంలో ఆ ఫారమ్‌ను నింపడం వోటర్ గోప్యతకు భంగం కలిగినట్లు అయ్యేది. అయితే, వోటింగ్ సమయంలో నోటా ఆప్షన్‌ను మెజారిటీ వోటర్లు వినియోగించుకున్నట్లయితే, తిరిగి ఎన్నికలు నిర్వహించాలని ఇసిని ఆదేశించడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది.

# 19 లేదా 20న ఢిల్లీ సిఎం ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఈ నెల 19న లేదా 20న ఉంటుందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) వర్గాలు సూచించాయి. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు క్రితం వారం విడుదలైన విషయం విదితమే. బిజెపి గెలిచినా ముఖ్యమంత్రి ఎవరు అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఫ్రాన్స్, అమెరికా దేశాల పర్యటన ముగించుకుని ప్రధాని నరేంద్ర మోడీ భారత్‌కు తిరుగు పయనం అయ్యారు. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో (17, 18 తేదీల్లో) బిజెపి శాసనసభ పక్షం సభ్యులు సమావేశం కానున్నారని తెలుస్తోంది. ఈ భేటీకి ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సహ పలువురు కీలక నేతలు హాజరు కానున్నారు. ఈ సమావేశం అనంతరం కొత్త ముఖ్యమంత్రి ఎవరు అనేది స్పష్టం కానున్నది.

**15 మందితోస్వల్ప జాబితా..** ఎన్నికల్లో గెలిచిన 48 మంది ఎంఎల్‌ఎలలో 15 మందితో బిజెపి అధిష్ఠానం ఒక జాబితా రూపొందించింది. వారిలో తొమ్మిది మందిని ముఖ్యమంత్రి, స్పీకర్, క్యాబినెట్ స్థానాలకు పార్టీ ఎంపిక చేయనున్నది. ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో అర్విందు కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ, సతీశ్ ఉపాధ్యాయ్, విజయేందర్ గుప్తా, ఆశిష్ సూద్, పవన్ వర్మ వంటి పలువురు నేతల పేర్లు వినిపిస్తున్నాయి. పూర్వాంచల్ నేపథ్యం కలిగిన ఎంఎల్ఎ, సిక్కు లేదా మహిళను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు సూచించాయి.

# మోదీ సర్కార్ అద్భుత విజయం.. మరో చరిత్ర సృష్టించబోతున్న భారత్..!

విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్ల పైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం అన్నారు.

**మోదీ సర్కార్ అద్భుత విజయం.. మరో చరిత్ర సృష్టించబోతున్న భారత్..! .**

భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు. ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది. ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది.

భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరుగుతున్నాయని స్పష్టం చేశారు.

విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు.




'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహ అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది. ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు.

బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది.

# స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివాళ్లనైనా ముంచేస్తారు: సీఎం చంద్రబాబు

వ్యాఖ్యానించారు. ఐదేళ్ల ప్రజాస్వామ్యాన్ని చంపి ఇప్పుడు కొత్తదారులు వెదుకుతున్నారని విమర్శించారు. అబద్ధాన్ని పదేపదే చెప్పి అదే నిజమని నమ్మించాలనేది వారి తాపత్రయం అని వివరించారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేస్తారని, నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు వాళ్లు అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. దాడులు, విధ్వంసాలు, హత్యలు అటవిక పాలనలోనే జరుగుతాయని స్పష్టం చేశారు. తాము ప్రజాస్వామ్యవాదులం అని, తాము చట్టబద్ధంగానే పరిపాలన సాగిస్తామని అన్నారు.

# రేవంత్ రెడ్డి ఆ విషయం మరిచిపోయినట్లున్నారు: మోదీ కులం వ్యాఖ్యలపై బండి సంజయ్

ఓబీసీ జాబితాలో చేరారని, ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి విస్మరించారని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, అసలు రాహుల్ గాంధీ కులం ఏమిటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఏ మతానికి చెందిన వారో కూడా చెప్పాలని నిలదీశారు. రాహుల్ గాంధీ తాత పేరు ఫిరోజ్ జహంగీర్ గాంధీ అని మీకు తెలుసా? అని అడిగారు.

హిందూ మతంలో తండ్రి కులం సంక్రమిస్తుందని ఆయన అన్నారు.ఎవరు చట్టబద్ధంగా మారారనే (కులం లేదా మతం) విషయంపై చర్చించాలనుకుంటే 10 జన్‌పథ్ నుండి ప్రారంభిద్దామని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై దృష్టి మరల్చాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని, కానీ సాధ్యం కాదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ముస్లిం రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని ఆయన తేల్చి చెప్పారు. మతపరమైన రిజర్వేషన్ల ప్రయత్నాలను అడ్డుకుంటామని ఆయన అన్నారు.

# పనిచేతగాక.. పనికిమాలిన మాటలు

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి సీటు వచ్చినా.. రేవంత్ కు బుద్ధి మాత్రం పెరగలేదని విమర్శలు గుప్పించారు. పనిచేతగాక.. పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నడని ఆగ్రహం వ్యక్తం చేశారు."తెలంగాణ సమాజంలో కేసీఆర్‌కు జీవించే హక్కు లేదని రేవంత్ అన్నారు.

సమాజంలో జీవించే హక్కు ఎవరికి లేదో ప్రజలను అడుగుదామా? నీ నియోజకవర్గం కొడంగల్ లేక నీ సోంతూరు కొండారెడ్డిపల్లిలో అడుగుదామా ? రేవంత్ రెడ్డి నీకు వచ్చే ధైర్యం ఉందా? అంటూ సవాల్ విసిరారు.తెలంగాణ సమాజం మొత్తం రేవంత్ రెడ్డికి ఛీ కొడుతోంది. దుమ్మెత్తిపోస్తుంది. ఎలుక తోలు తెచ్చి ఎన్నాళ్ళు ఉతికినా నలుపు నలుపే కానీ తెలుపు కాదు అనే సామెతను అక్షరాల చాటుకుని రేవంత్ రెడ్డి.. తన దిగజారుడుతానాన్ని మరోమారు ప్రదర్శించారు. సీఎం పదవి లో ఉంటూ చిచోరా భాష మాట్లాడుతున్న రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు ఛీ కొడుతున్నారు. రాహుల్ గాంధీ మీద నీకున్న కోపాన్ని కేసీఆర్ మీద చూపిస్తే ఎట్లా రేవంత్. ముఖ్యమంత్రిగా ఎవ్వరూ గుర్తించడం లేదని ఉనికి చాటుకోవడానికి కేసీఆర్ పై ప్రేలాపనలా?

కేసీఆర్ ను తిడితే ఒక్క రోజు హెడ్ లైన్స్ లో ఉంటావేమో కానీ%% తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కేసీఆర్ స్థానమే ప్రజల హ్రదయాల్లో పదిలం అని తెలుసుకో. రేవంత్ రెడ్డి ఇదే భాషను కొనసాగించాలనుకుంటే ఆయన జనజీవన స్రవంతిలో ఉండటానికి అర్హుడు కాడు.

తెలంగాణని ఆవిష్కరించిన కెసిఆర్ ను బహిష్కరిస్తావా?

సూర్యుడి మీద ఉమ్మేస్తే ఏమవుతుందో తెలుసు కదా?

మా బహిష్కరణ నీ వల్ల కాదు గాని, నీ నిష్క్రమణకు సమయం దగ్గర పడుతున్నది. సామాజిక బహిష్కరణ చేయాల్సివస్తే ప్రజలను పట్టపగలు మోసం చేస్తున్న నిన్ను చేయాలి రేవంత్.

నాడైనా నేడైనా తెలంగాణ ద్రోహుల భాషే రేవంత్ భాష. అందుకే తెలంగాణ తెచ్చిన కేసీఆర్ ను పెద్ద చిన్న అనే గౌరవం లేకుండా దుర్భాషలాడుతున్నారు. సీఎం లేకి తనాన్ని, చిల్లర మనస్తత్వాన్ని తెలంగాణ సమాజం ఇప్పటికే అర్థం చేసుకుంది. ప్రజాస్వామ్య పంథా లోనే ప్రజలు రేవంత్ కు దిమ్మదిరిగే సమాధానం ఇస్తరు.

కులగణన పేరు మీద కుటిల రాజకీయం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. నీ సర్వే సరైంది కాదని, నీ పార్టీ నాయకులే తూర్పార పడుతున్నారు. నువ్వు కులగణన చేయలేదు.. గాడిద గుడ్డు చేయలేదని నీ పార్టీ ఎమ్మెల్సీనే అంటున్నడు. సిగ్గులేకుండా నువ్వు మా గురించి మాట్లాడుతున్నావు.నువ్వు నిజంగా సత్తా ఉన్న నాయకుడు అయితే ముందు మీ పార్టీలో ఉన్న నాయకులు అందర్నీ ఒప్పించు. కుల సర్వేలో ఖచ్చితమైన గణాంకాలు వచ్చాయని చెప్పించు. నీ కుల సర్వే ఉత్త ఎన్నికల గిమ్మిక్కే. ఫెయిల్యూర్ మ్యాజిక్కే. ఒకవైపు నీ సర్వే కరెక్ట్ అంటావు మరోవైపు రీసర్వే అంటావు. మీ ధమాకు కరాబ్ అయింది అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటది.సీఎం పదవి స్థాయిని నీ చిల్లర మాటలతో దిగజార్చకు. ప్రశాంత తెలంగాణలో ఫ్యాక్షన్ వాతావరణాన్ని సృష్టించే నీ ప్రయత్నాలు ఎప్పటికీ సఫలం కావు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది. నీ నోరే నీ రాజకీయ జీవితానికి ఉరిగా మారబోతుంది". అని మండిపడ్డారు హరీష్ రావు

# ఆ కాపీ రైట్ ట్రంప్ వద్దే : మోడీ

అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడారు. ఆ సమయంలో ఒకరిపై మరొకరికి ఉన్న స్నేహాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది.న దానికి ట్రంప్ సరదాగా సమాధానం ఇచ్చారు.ట్రంప్, మోడీ .. ఈ ఇద్దరిలో మెరుగ్గా బేరమాడేది ఎవరు ? అని మీడియా ప్రశ్నించింది. " ఆ విషయంలో మోడీనే నాకంటే చాలా మెరుగ్గా బేరసారాలు ఆడగలరు. అందులో ఎలాంటి అనుమానం లేదు. " అని ట్రంప్ బదులిచ్చారు. అలాగే పరస్పర సుంకాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

" సుంకాలు, పన్నులు పరస్పరం ఉంటేనే న్యాయంగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోడీ ,దానిని ముగించుకుని స్వదేశానికి పయనమయ్యారు. వీరి భేటీలో సుంకాలు, వలసలు, ఇరు దేశాల వ్యూహాత్మక అంశాలపై ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తోంది. " చాలా ఏళ్లుగా మోడీ నాకు స్నేహితుడు. మా స్నేహాన్ని రానున్న నాలుగేళ్లు కొనసాగిస్తాం. ప్రపంచంలో ఏ దేశానికి లేనివిధంగా మాకు ఆయిల్, గ్యాస్ వనరులు అందుబాటులో ఉన్నాయి.అవి భారత్‌కు కావాలి.

మా ఇద్దరి మధ్య గొప్ప ఐక్యత, స్నేహం ఉన్నాయి. దేశాలుగా భారత్, అమెరికా కలిసి ఉండటం చాలా ముఖ్యం. మేం ఎవర్నీ ఓడించాలనుకోవడం లేదు. మంచి చేయాలని చూస్తున్నాం. అమెరికా ప్రజల కోసం అద్భుతంగా పనిచేశాం. అమెరికాలో గత పాలన మాకు అంతరాయం కలిగించింది" అని ట్రంప్ అన్నారు. అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తే ప్రతీకార సుంకాలు తప్పవు ఇక ఈ భేటీకి కొన్ని గంటల ముందు అధ్యక్షుడు సుంకాల కొరడా ఝుళిపించారు. అమెరికా దిగుమతులపై సుంకాలు విధించే అన్ని దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని ప్రకటించారు. ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాల ప్రభావం అభివృద్ధి చెందుతున్న దేశాలైన భారత్, బ్రెజిల్,వియత్నాం తోపాటు తూర్పు ఆసియా, ఆఫ్రికా దేశాలపై పడనుంది. ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అమెరికా సగటున 3 శాతం సుంకాలను విధిస్తోంది. భారత్ 9.5 శాతం సుంకాలను విధిస్తోంది. దీనిపైనే ట్రంప్ ఆగ్రహంగా ఉన్నారు.

## గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం ఆడుకోంటుది మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్...



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలంలోని గిరిజన బాలుర హాస్టల్లో చదువుతున్న వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిటెంపల్లి గ్రామం టేకుల బీడు తాండ కి చెందిన చందు నాయక్ కుమారుడు నేనావత్ దేవేందర్ వసతి గృహం లొ మృతి చెందడంతో శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు . రాష్ట్రంలో వరుసగా ఎన్నో జరిగాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గోపాల్ నాయకులు నర్సింలు గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మయ్య మల్లయ్య రఫీ రాములు తదితరులు పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లాలోని 104 హాస్టళ్లకు వంట సామాగ్రిని పంపిణీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ..




**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** వికారాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టి, , బిసి మైనారిటీ ప్రభుత్వ, గురుకుల వసతి గృహాలకు రూ. 25 లక్షల విలువైన వంట సామాగ్రిని పంపిణీ చేసిన రాష్ట అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ హాస్టల్ అధికారులకు అందజేశారు ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ వికారాబాద్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ అధికారులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తహశీల్దార్ ఫర్వీన్ షేక్





**సత్యమేవ జయతే/హత్నూర:** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ఫర్వీన్ షేక్ అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 336లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి అంటూ వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు రెవెన్యూ యంత్రాంగం స్పందించింది.సదరు భూమికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించిన రెవెన్యూ అధికారులు శుక్రవారం ఆ భూమిలో ఇది ప్రభుత్వ భూమి అంటూ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు.ఎవరైనా ఎక్కడైనా ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే భూ ఆక్రమణ చట్టం క్రింద క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది నారాయణ,నగేష్, చరణ్, సురేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పెళ్లి ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతే నారాయణఖేడ్**రెగోడ్ మండల మరియు గ్రామ నివాసి పిఎస్ఆర్ శాసనసభ్యులు కుటుంబ ఆప్తులు నరేష్ చారి పెళ్లి ప్రధానం కార్యక్రమానికి హాజరై నూతన వరుడికి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డిఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ముకుంద జ్యువల్లర్ నూతన షో రూమ్ ప్రారంభించిన ఎమ్మేల్యే కె.పి.వివేకానంద..



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అంగడిపేటలో ప్రఖ్యాత ఆభరణాల సంస్థ ముకుంద జువెలరీ వారి కొత్త షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే .ఈ సందర్భంగా మాట్లాడుతూ... "ముకుంద జువెలరీ తన నాణ్యతా ప్రమాణాలతో వినియోగదారులకు విశ్వసనీయ సేవలు అందించి వారి మన్ననలు పొందాలని, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు..ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లాగౌడ్,బాల మల్లేష్, కాలే గణేష్, పులి మహేష్, కె. జి. విధ్యాధర్ గౌడ్, ముకుంద జువెలరీ యజమాన్యం ఏం.డి. నరసింహారెడ్డి, కృష్ణ, నికిత సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు గ్రామం లో తీవ్ర నీటి ఎద్దడి



**గత నెల రోజుల నుండి పాలడుగు గ్రామం లో నీళ్లు నిల్**

**పంచాయతీ కార్యదర్శి ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్పందించని స్పెషల్ ఆఫీసర్**

**ఎమిషన్ భగీరథ ఏ ఇ తిరుమలేష కి**

**పంచాయతీకార్యదర్శి ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్పందించడం లేదు**

**పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని సంబంధిత అధికారు లు**

**మిషన్ భగీరథ నీళ్లు వదిలే వాళ్లు మల్లిఖార్జున, నాగరాజ్ పోతన లేని సమాధానం చెపుతుకాలయాపన**

**తాజా మాజీ ఉపసర్పంచ్ ఆగమయ్య ఆవేదన**

**సత్యమేవ జయతి :వట్పల్లి** సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం లోని పాలడుగు గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు గత 20రోజుల నుండి మంచినీరు రాకపోవడం వల్ల పాలడుగు గ్రామం లో తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు గుట్టుకేడు మంచినీటి కోసం ఇతర ప్రాంతాలకు, పంట పొలాలకు వెళ్లి నీరు తెచ్చుకోవడం తాము తీవ్ర అష్ట కష్టాలకు గురవుతున్నామని పాలడుగు ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు గ్రామ బాగో గు లు చూసుకునే గ్రామ కార్యదర్శి వివక్షత చూపిస్తున్నారని అది ఎంతవరకు సమాజ జేశం అన్ని పాలడుగుగ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు పరిస్థితి ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే వేసవికాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో పాలడుగు గ్రామ ప్రజలు ఇబ్బందూలు చూస్తున్న గ్రామ కార్యదర్శి పట్టిచుకోవడం లేదు . గ్రామ ప్రత్యేక అధికారి వీరి



ఇద్దరిపై జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పాలడుగు గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆగమయ్య కోరుతున్నారు ఇప్పటికైనా పాలడుగు గ్రామానికి మంచినీటిని సరఫరా చేసి నీటి ఎద్దడిని నివారించాలని ప్రజలు కోరుతున్నారు లేని యెడల తాము అందరం ఏకమై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని వారు అన్నారు

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైంది? ప్రియాంక జీ.. మా స్కూటీలు ఎక్కడ?




**సత్యమేవజయతేనారాయణఖేడ్**చదువుకునే యువతులకు స్కూటీలు ఇస్తమని ఓట్లేయించుకుని.. ఇప్పుడు ఏడాది నుంచి ముఖం చాటేయడం న్యాయమేనా? ప్రియాంక గాంధీరాష్ట్రవ్యాప్తంగా పోస్టు కార్డు ఉద్యమం మొదలెట్టిన కాలేజీ విద్యార్థినులు స్కూటీలు ఎప్పుడిస్తారంటూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీకి ఉత్తరాలు

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతేనారాయణఖేడ్**కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన సాయిలు నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ పండరి, మల్లేశం తదితరులు ఉన్నారు.

# వచ్చే రాష్ట్ర బడ్జెట్లో బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

### వచ్చే రాష్ట్ర బడ్జెట్లో బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



**సత్యమేవజయతేనారాయణఖేడ్**రైతులందరికీ రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలి అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని, ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు ఈరోజు కల్హేర్ మండలానికి వచ్చిన సందర్భంగా సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 50 లక్షల 63 వేల కోట్ల తో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపడితే ఏ ఒక్క విభజన హామీలు అమలకు నోచుకోలేదని అన్నారు రాష్ట్రం నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైయారు అని అన్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగేలా బడ్జెట్లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే రాష్ట్ర బడ్జెట్లో నారాయణఖేడ్,అందోల్, జహీరాబాద్,సంగారెడ్డి ప్రజలకు ఉపయోగపడే బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని అన్నారు రైతు రుణమాఫీ కానీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు రైతు భరోసా వెంటనే అర్హులైన రైతులందరికీ డబ్బులు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆరు గ్యారంటీల అమలు నత్తనడకన నడుస్తుందని వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు రైతుల భూ సమస్యలను భూమాత చట్టంతో వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు అరులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు లేనిపక్షంలో ప్రజల సమీకరించి పోరాడతామని ప్రభుత్వం హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు దత్తు బాబురావు శ్రీనివాస్ భూమయ్య మల్లేష్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై రేవంత్ రెడ్డికి కనీస అవగాహన లేదు..

### విద్యారంగంపై రేవంత్ రెడ్డికి కనీస అవగాహన లేదు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : నీటిపారుదల, వ్యవసాయ, పట్టణాభివృద్ధి, రియల్ ఎస్టేట్ రంగాలను రేవంత్ సర్కార్ నాశనం చేసినట్టే విద్యారంగాన్ని నాశనం చేస్తోంది అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డికి విద్యారంగంపై కనీస అవగాహన లేదు అని తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పరిగి నియోజకవర్గం కుల్కచర్లలో విద్యార్థి మరణం.. అలాగే బాలానగర్‌లో ఆరాధ్య అనే విద్యార్థిని ఆత్మహత్య చాలా బాధించాయి. విద్యార్థుల మరణాలు అందర్నీ కలిచివేస్తున్నా ప్రభుత్వ పెద్దల్లో మాత్రం చలనం లేదు. గురుకులాల్లో పరిస్థితులు సిగ్గుతో తలవంచుకునేలా మారాయి. గురుకులాల్లో ప్రవేశానికి కేసీఆర్ హయాంలో ఒక్క సీటుకు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడేవారు. ఇప్పుడు రేవంత్ హయాంలో పరిస్థితి తలకిందులు అయ్యింది. గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 40 వేల సీట్లకు 80 వేల మంది కూడా అప్లై చేసుకోలేదు. మూడు సార్లు గడువు తేదీ పొడగించినా స్పందన లేదు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.
విద్యాశాఖ మంత్రి పదవిని రేవంత్ రెడ్డి తీసుకున్నది విద్యారంగాన్ని కూకటి వేళ్ళతో పెకలించడానికా..? రేవంత్ రెడ్డి ప్రతిభా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంట్రన్స్ టెస్ట్‌ను రద్దు చేశారు. ఎంట్రన్స్ టెస్ట్ పెడితే రేవంత్ రెడ్డికి వచ్చిన నొప్పేమిటి..? విద్యారంగంపై రేవంత్‌కు కనీస అవగాహన లేదు. కేసీఆర్ హయాంలో 30కి పైగా ప్రతిభా పాఠశాలలు నెలకొల్పారు. ప్రతిభా పాఠశాలల నుంచి ఎంతో మంది డాక్టర్లు, ఇంజినీర్లు తయారయ్యారు. ఇప్పుడు ప్రతిభా పాఠశాలలను రద్దు చేసే కుట్ర జరుగుతోంది. కేసీఆర్ హయాంలో గురుకుల సిబ్బందికి ప్రతి నెల మొదటి వారంలో జీతాలు వచ్చాయి. ఇప్పుడా పరిస్థితి లేదు. సైనిక దళాల్లో చేరేందుకు కేసీఆర్ హయాంలో భువనగిరిలో ప్రత్యేక పాఠశాల మొదలు పెడితే ఇపుడు దాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.కేసీఆర్ హయాంలో గురుకులాల నుంచి మంచి డాక్టర్లు తయారయితే.. ఇప్పుడు 57 మంది విద్యార్థులు శవాలుగా మారారు. గురుకులాల్లో విద్యార్థుల అనీమియాతో చనిపోతున్నారు. మెడికల్ కళాశాలల్లో ఎస్సీ విద్యార్థుల ఫీజులు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏమవుతున్నట్టు..? గురుకులంలో చదివిన రజక కులానికి చెందిన విద్యార్థిని నందిని బ్యాడ్మింటన్‌లో నేషనల్ గేమ్స్‌లో బంగారు పథకం సాధిస్తే ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహకం ప్రకటించలేదు. బీసీ విద్యార్థిని అయినందుకే నందినిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదా..? తక్షణమే నందినికి కోటి రూపాయల నజరానా ప్రకటించాలి. ప్రభుత్వానికి సిరాజ్, జరీన్‌లే కనిపిస్తున్నారా..? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌కు గురయ్యారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తే వారితో పాటు టీ న్యూస్ రిపోర్టర్‌పై కేసు పెట్టారు. ఆ ఇద్దరు విద్యార్థినులను కూడా పోలీస్ స్టేషన్లో రెండు గంటలు విచారించారు. చదువుకోవాల్సిన విద్యార్థినులను పోలీస్ స్టేషన్లో పెడతారా..? రేవంత్ రెడ్డిది దుర్మార్గపు పాలన. రేవంత్ రెడ్డిని ఎంత తొందరగా ఇంటికి సాగనంపితే అంత మంచిది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# స్వేరోస్ మీద తెల్కపల్లి ఎస్ ఐ ఎలాంటి కరణం లేకుండా పెట్టినటువంటి అక్రమ కేసులను వెనుకకు తీసుకోవాలి



**సత్యమేవ జయతే – నాగర్ కర్నూల్** నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం లో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నటువంటి చందన వైష్ణవి అనే ఇద్దరు విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయి అవస్థకు గురైన విషయం తెలిసినది ఈ విషయాన్ని తెలిసిన తక్షణమే స్థానిక స్వేరో జిల్లా నాయకులు స్పందించి విద్యార్థుల పక్షాన నిలబడడం దాన్ని తప్పుగా భావిస్తూ స్వేరో జిల్లా నాయకులు మీద అక్రమ కేసులు పెట్టడం సరికాదు విద్యార్థుల హక్కుల కోసం స్వేరో విద్యార్థి సంఘలు పోరాటం చేయడం తప్పుగా భావించి తప్పుడు కేసులు పెట్టడం సరికాదు అధికారులు కూడా గుర్తించాలి తమ చేయవలసినటువంటి పనులను పక్కనపెట్టి ఫుడ్ పాయిజన్ కు కారణమైనటువంటి ప్రిన్సిపాల్ ను మరియు హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోకుండా నాణ్యత మైన ఫుడ్ అందించడం లేదని ప్రశ్నించినటువంటి స్వేరో విద్యార్థి నాయకుల పైన పోలీసులు కేసులు పెట్టడం సరికాదు మీరు తక్షణమే స్వేరో నాయకుల మీద పెట్టినటువంటి కేసులను రిటన్ లితీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేదంటే త్వరలో అఖిలలపక్షలా కుల సంఘాల ఆధ్వర్యంలో సన్నాక సమావేశం పెట్టుకొని భారీ ఎత్తున తెలకపల్లి మండలం పి ఎస్ ఎదురుగా భారీ ధర్నా ధర్నా చేయడం జరుగుతుంది. డాక్టర్ బాబాసాహెబ్ అందించినటువంటి హక్కు ఇది పర్యవేక్షణ సక్రమంగా లేనప్పుడు సంఘాలుగా ఏర్పడి పర్యవేక్షణ అధికారులనుప్రశ్నించడం సంగనాయకుల హక్కు అని రాజ్యాంగమ్ లో పేర్కొన్నది మేము రాజ్యాంగబద్ధంగానే ప్రశ్నించినము రాజ్యాంగ విరుద్ధంగా మేము లేము విద్యార్థులకు సరైన మెనూ అందించకుండా నిధులను పక్కదారి పట్టిస్తున్నటువంటి అధికారులపై మీరు చర్యలు తీసుకోండి
వనపర్తి జిల్లా స్వేరో కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నాం
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవుని ప్రకాష్ స్వేరో ఉపాధ్యక్షులు తోలు రామకృష్ణస్వేరో ఆర్గనైజింగ్ సెక్రెటరీ పరమల ప్రకాష్ స్వేరో జనరల్ సెక్రటరీ అశోక్ స్వేరో మరియు స్వేరో జిల్లా నాయకులు పాల్గొన్నారు

# సీమాంతర ఉగ్రవాదంపై భారత్ అమెరికా సంయుక్త ప్రకటన.. పాక్ విమర్శ



ఇస్లామాబాద్ : సీమాంతర ఉగ్రవాదంపై భారత్ అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్షమంటూ పాకిస్థాన్ విమర్శించింది. ట్రంప్‌మోడీ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగం వాడుకోకుండా పాక్ చూసుకోవాలని పేర్కొన్నారు. దీనికి పాక్ విదేశాంగ శాఖ ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉందని ఆరోపించింది. ముంబై దాడుల కుట్రదారు తహవూర్ రాణా అప్పగింతకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. " తహవూర్ రాణా అప్పగింతకు నా కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యక్తుల్లో ఒకడైన అతడు భారత్‌లో విచారణ ఎదుర్కోవాలి " అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత సంయుక్త ప్రకటనలో తప్పుపట్టారు.దీనిపై ఇస్లామాబాద్ లోని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారంటూ ఆరోపించారు. " ఇది పూర్తిగా ఏకపక్షం. తప్పుదోవ పచ్చించేది. దౌత్య నిబంధనలకు పూర్తిగా విరుద్ధం.

## తీవ్ర గాయాలైన జర్నలిస్టును పరామర్శించిన మాదిగ జర్నలిస్టు యూనియన్ నాయకులు బి: జర్నలిస్టుకు ఆర్థిక సాయం అందించిన సంఘం నాయకులు



**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి:** మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం లోని ముదిమాణిక్యం గ్రామములో మ్యాతరీ బాల్ రాజ్ ను ఈరోజు కలిసి పరమర్శిచడం జరిగింది.అనంతరం జర్నలిస్ట్ బాల్ రాజ్ కు యూనియన్ తరపున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏరోళ్ల బాబూ మాదిగ, జాతీయ నాయకులు ముక్కెర్ల లల్లయ్య మాదిగ, రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ దప్పు రామస్వామి మాదిగ, ఉమ్మడి నిజామాబాదు జిల్లా ఇంచార్జ్ దేవరంపల్లి అశోక్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దిగంబర్ మాదిగ, ఇందూరి కృష్ణ మాదిగ, జిల్లా సలహాదారులు లక్ష్మణ్ మాదిగ, అందోల్ నియోజకవర్గ కన్వీనర్ రాజు మాదిగ, కో కన్వీనర్ అర్జున్ మాదిగ, జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి వేడుకలు ముఖ్య అతిధులుగా పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్ లో ఈరోజు బంజారా ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి సందర్భంగా మా ఫంక్షన్ హాల్లో శ్రీశ్రీశ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు సేవాలాల్ మహారాజ్ గారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా అందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు మరియు నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ గారి జయంతి ఉత్సవాలు నిర్వహించినందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు మన నారాయణఖేడ్ లో బంజారా భవన్ ను అతి త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు శ్రీశ్రీశ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి , దేవిదాస్ మహారాజు మరియు కారుబారి పూజారులు, ఉద్యోగ సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## టీపీసీసీ అధ్యక్షులు శ్రీ.మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమానికి హాజరైన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి









**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.**లిహైదరాబాద్ లోని గాంధీ భవన్ లో కులగణన,సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే మరియు %ంఎ% వర్గీకరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ. ఏనుముల. రేవంత్ రెడ్డి గారు అదేవిదంగా ఈ కార్యక్రమానికీ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ. గడ్డం. ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు హాజరైన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులులిశ్రీనివాస్ ముదిరాజ్ మాజీ కౌన్సిలర్ మురళీ . నరేందర్ తదితరులు పాల్గొన్నారు

సత్యమేవ జయతే

శనివారం 15 ఫిబ్రవరి 2025

## అన్నార్థులకు భోజనం పెట్టండి

దయచేసి ఇటువంటి వారు కనిపిస్తే మీరు తినేసాక అదే ప్లేట్లలో కొంచెం అన్నం కూర వేయించుకొని ఆ పిల్లలకు ఇవ్వండిఅన్నం పరబ్రహ్మ స్వరూపం ఆకలితో ఉన్న వాడికి అన్నం పెడితే మీరు ఏ పుణ్యక్షేత్రాలకు వెళ్ళనవసరం లేదు



**సత్యమేవ జయతే వికారాబాద్**కేంద్ర ప్రభుత్వ రోడ్లు మరియు మౌలిక సదుపాయాల మంత్రిత్వ శాఖ %జ=×ఖీ% నిధులతో కోట్ పల్లి మండలం మోత్కుపల్లి గ్రామం నుండి వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి వరకు 15 కిలోమీటర్ల రోడ్డును 30.00 కోట్ల వ్యయంతో వెడల్పు చేసి నూతన రోడ్డును వేయడానికి ఈరోజు అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారితో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది.రెండు లేన్ల రహదారిగా ఈ రోడ్డును మార్చాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ ఉంది. అతి త్వరలోనే ఈ రోడ్డు రెండు లేన్ల రహదారిగా మారనుండడంతో అనేక గ్రామాల ప్రజలకు రవాణా సమస్యలు తీరనున్నాయి. ఇవే కాకుండా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి అత్యధిక నిధులు మోడీ ప్రభుత్వం ఇస్తుంది, నా వంతుగా కూడా వికారాబాద్ జిల్లా అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

### కులాంతర మతాంతర ప్రేమ వివాహాలు చేసుకోవడానికి ముందుకొస్తున్న యువతను అభినందించి అండగా నిలబడాలి.

**- గూగులత్ కిషన్ నాయక్, సాదుల శ్రీనివాస్.**



**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : కుల మతాంతర వివాహితుల ఆత్మీయ అభినందన సభలి మహబూబాబాద్ జిల్లా కేంద్రం పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో కేవీపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిరిజన సామాజిక చైతన్య వ్యవస్థాపక అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ అలాగే కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్గారు పాల్గొని ఈ అభినందన సభను ఉద్దేశించి మాట్లాడుతూ కుల మతాంతర వివాహాలు ప్రోత్సహించాలని ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ కేవలం భారతదేశం లోనే ఉన్నది అని ఈ కుల వ్యవస్థ క్యాన్సర్ జబ్బు కంటే ఎయిడ్స్ జబ్బు కంటే ప్రమాదకరంగా మారిందని కులాంతర వివాహాలు మతాంతర వివాహాలు చట్ట విరుద్ధమైనవి కావు చట్టబద్ధమైనవే రాజ్యాంగబద్ధమైనది కుల మతాంతర వివాహాలను ప్రోత్సహించాలని భారత రాజ్యాంగమే పేర్కొన్నది కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు బాటలు వేస్తాయి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు స్పష్టంగా పేర్కొన్నారు. భారతదేశంలో కుల నిర్మూలన జరగాలని మతం కంటే మానవత్వం గొప్పదై ఉండాలి కుల దృహంకార హత్యల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకులను నిలదీయాలి కులతత్వం రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్న ఉన్మాద గుంపులను ప్రతిఘటించాలి. మనుషులంతా ఒక్కటేనని భావనలకు దోహదపడే కులాంతర మతాంతర ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలి ప్రత్యేక చట్టం చేయాలి ఇలాంటి కేసుల విచారణ కోసం ఇలాంటి కేసుల విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి నిందితులకు వెంటనే శిక్షపడేలా చేసినప్పుడే కొంతైనా మార్పు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.ఇలాంటి చర్యలు అరికట్టడానికి కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమం తదనంతరం కుల మతాంతర వివాహితుల సంక్షేమ సంఘం తరఫున కె వి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో కుల మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకు సన్మాన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మందుల మహేందర్, చీపిరి యాకయ్య, యాకోబు, శేషం ప్రశాంత్, నాగెల్లి సురేష్, సోమవారపు ఎల్లయ్య, పులిపాక నాగరాజు, చేపూరి గణేష్, మచ్చ వెంకటేశ్వర్లు, వివాహ జంటలు, ముత్యం బాలకృష్ణ - అశ్విని, తేజావత్ రాజేందర్- రాధిక, కొత్తపెల్లి శ్రావణ్ కుమార్ - మనీషా, కాగితపు అశోక్- అనూష ,వంశీ- సన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కాకతీయ యూనివర్సిటీలో ని ఓ ఎస్ డి పోస్ట్ నుంచి మల్లారెడ్డి ని తొలగించకపోతే వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సామాజిక, సాంస్కృతిక మాధ్యమాల్లో ఉద్యమాలు నిర్వహిస్తాం



**సత్యమేవ జయతే - హన్మకొండ** హన్మకొండ : కాకతీయ యూనివర్సిటీ లోని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి కలకోట్ల సుమన్ హాజరై మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో ఓఎస్డీ పోస్ట్ నుండి మల్లారెడ్డి నీ తొలగించాలని కోరడం జరిగింది.మరియు అదే విధంగా ఎంతో మంది పేద విద్యార్థులకు పీహెచ్డీ నోటిఫికేషన్ లో తీవ్రమైన అన్యాయం చేసి,ప్రశ్నించిన విద్యార్థుల పై అక్రమ కేసులు పెట్టి ,బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసిన చరిత్ర మల్లారెడ్డిది.మరియు అదే విధంగా గత సంవత్సరం రిజిస్ట్రార్ పదవిలో ఉండి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో చదువుతున్నది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులు అని తెలిసికూడా అట్టి విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేసి,పేద విద్యార్థుల తల్లదండ్రులు రక్తాన్ని తాగిన మొండివైఖరి మల్లారెడ్డిది. కాకతీయ యూనివర్సిటీలో ఓఎస్డీ పోస్ట్ నుండి తక్షణమే మల్లారెడ్డి గారిని తొలగించాలని,లేని యెడల దశల వారీగా ఉద్యమాలు ఉధృతం అవుతాయని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మట్టెడ కుమార్, ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ వడ్డేపల్లి మధు, లంక రాజగోపాల్ రెడ్డి బీఆర్ఎస్వి హన్మకొండ జిల్లా కో ఆర్డినేటర్ , ఎస్ ఎస్ యు హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయి కుమార్ స్వేరో, మంద శ్యామ్, కంతరపల్లి కదినద్, ఎం ఎస్ ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్, ఎస్ ఎస్ బి ఎం వి ఎం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ బోస్కా నాగరాజు ,అడ్డూరి గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేరోస్ మీద తెల్కపల్లి ఎస్ ఐ ఎలాంటి కరణం లేకుండా పెట్టినటువంటిఅక్రమ కేసులను వెనుకకు తీసుకోవాలి

**సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్** నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం లో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నటువంటి చందన వైష్ణవి అనే ఇద్దరు విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయి అవస్థకు గురైన విషయం తెలిసినది ఈ విషయాన్ని తెలిసిన తక్షణమే స్థానిక స్వేరో జిల్లా నాయకులు స్పందించి విద్యార్థుల పక్షాన నిలబడడం దాన్ని తప్పుగా భావిస్తూ స్వేరో జిల్లా నాయకులు మీద అక్రమ కేసులు పెట్టడం సరికాదు విద్యార్థుల హక్కుల కోసం స్వేరో విద్యార్థి సంఘలు పోరాటం చేయడం తప్పుగా భావించి తప్పుడు కేసులు పెట్టడం సరికాదు అధికారులు కూడా గుర్తించాలి తమ చేయవలసినటువంటి పనులను పక్కనపెట్టి ఫుడ్ పాయిజన్ కు కారణమైనటువంటి ప్రిన్సిపాల్ ను మరియు హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోకుండా నాణ్యత మైన ఫుడ్ అందించడం లేదని ప్రశ్నించినటువంటి స్వేరో విద్యార్థి నాయకుల పైన పోలీసులు కేసులు పెట్టడం సరికాదు మీరు తక్షణమే స్వేరో నాయకుల మీద పెట్టినటువంటి కేసులను రిటన్ లితీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేదంటే త్వరలో అఖిలలపక్షలా కుల సంఘాల ఆధ్వర్యంలో సన్నాక సమావేశం పెట్టుకొని భారీ ఎత్తున తెలకపల్లి మండలం పి ఎస్ ఎదురుగా భారీ ధర్నా ధర్నా చేయడం జరుగుతుంది. డాక్టర్ బాబాసాహెబ్ అందించినటువంటి హక్కు ఇది పర్యవేక్షణ సక్రమంగా లేనప్పుడు సంఘాలుగా ఏర్పడి పర్యవేక్షణ అధికారులనుప్రశ్నించడం సంగనాయకుల హక్కు అని రాజ్యాంగమ్ లో పేర్కొన్నది మేము రాజ్యాంగబద్ధంగానే ప్రశ్నించినము రాజ్యాంగ విరుద్ధంగా మేము లేము విద్యార్థులకు సరైన మెనూ అందించకుండా నిధులను పక్కదారి పట్టిస్తున్నటువంటి అధికారులపై మీరు చర్యలు తీసుకోండి వనపర్తి జిల్లా స్వేరో కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవుని ప్రకాష్ స్వేరో ఉపాధ్యక్షులు తోలు రామకృష్ణస్వేరో ఆర్గనైజింగ్ సెక్రెటరీ పరమల ప్రకాష్ స్వేరో జనరల్ సెక్రటరీ అశోక్ స్వేరో మరియు స్వేరో జిల్లా నాయకులు పాల్గొన్నారు




## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవినీతిమయం..?

**తక్షణమే సోసైటీ చైర్మన్ ను సస్పెండ్ చేయాలి.**

**టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్.**

**సత్యమేవ జయతే: టేక్మాల్** టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతిపై ఉన్నతాధికారుల విచారణలో ₹ 21,34,933 రూపాయల అవినీతి జరిగినట్లు తేలడంతో దీనికి బాధ్యులైన ప్రాథమిక వ్యవసాయ సొసైటీ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, సీఈఓ వేణుగోపాల్ తక్షణమే రాజీనామా చేసి కాజేసిన సొమ్మును మిత్తితో సహా సహకార సంఘానికి చెల్లించాలని టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం టేక్మాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు. ఆరుగాలం కష్టపడి సంపాదించిన రైతుల సొమ్మును అభివృద్ధి పేరుతో దోచుకున్నారన్నారు, అవినీతి జరిగినట్లు రుజువైన పక్షంలో ముక్కు నేలకు రాస్తానని గతంలో చైర్మన్ చేసిన సవాలకు కట్టుబడి ఉండాలని, ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ నాయకులు మాన్ కిషన్ యూసఫ్ సొసైటీ డైరెక్టర్లు పాపయ్య,



నరసింహారెడ్డి, సత్యం, శ్రీరాములు, నరేందర్, మంగమ్మ, కిష్టయ్య, లక్ష్మీ, మల్లేశం, కాంగ్రెస్ నాయకులు మజార్, కిషోర్, శ్రీధర్ చారి, భూమ్ రెడ్డి, అశోక్ రెడ్డి, విద్యాసాగర్, రాజేష్ గౌడ్, శివ గౌడ్, సాయి శేషు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో శాతం ఉత్తీర్ణత సాధించాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి

**అధికారులు దత్తత తీసుకున్న పాఠశాలలో 10 /10 జిపిఏ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలి.**

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.**

**పాఠశాలల ప్రత్యేక అధికారులు, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ టెలికన్ఫరెన్స్.**

**సత్యమేవజయతే** జిల్లాలోని ఆయా మండలాల ప్రత్యేక అధికారులు దత్తత తీసుకున్న పాఠశాలలలో పదవ తరగతి వార్షిక పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం జిల్లాలోని పాఠశాలల ప్రత్యేక అధికారులు, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రత్యేక అధికారులు దత్తత తీసుకున్న ఉన్నత పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు 10 /10 జీపీఏ మార్కులు సాధించేలా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆయా పాఠశాలల ప్రత్యేక అధికారులు, విద్యాశాఖ అధికారులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక టీచర్న్ ఏర్పాటుచేసి వారి వెనుకబాటుకు గల కారణాలను విశ్లేషించి వారి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి



వెనకబడిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో ఆయా మండల పరిధిలో ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక తరగతులను తనిఖీ నిర్వహించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన స్నాక్స్ సందేల చర్యలు తీసుకోవాలన్నారు ఆయా పాఠశాలలో సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 29 న పెళ్లి.. యువతిపై యాసిడ్ దాడి

అన్నమయ్య జిల్లాలో దారుణం ఘటన జరగింది.ప్రేమించడం లేదని యువతిపై యువకుడు యాసిడ్ దాడి చేసిన సంఘటన ఆంధ్రప్రదేశ్ లోని అన్నమయ్య జిల్లాలో చోటు చేసుకుంది. గుర్రంకొండ ప్యారంపల్లెలో యువకుడు యువతిపై తలపై కత్తితో దాడి చేసి ఆ తర్వాత ముఖంపై యాసిడ్ పోశాడు. ఈ ఘటనలో యువతి తీవ్రంగా గాయపడింది. గాయాలపాలైన యువతిని స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు గణేష్ మదనపల్లెలోని అమ్మచెరువు మిట్టకు చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. కాగా ఏప్రిల్ 29 న యువతి పెళ్లి.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సత్యమేవ జయతే

శనివారం 15 ఫిబ్రవరి 2025

# కాంగ్రెస్ ఓటమి ఖాయం.. వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే



తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. "రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉంది" అని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్ట్రంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజుల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాంలోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. "కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా" అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు..

# భార్య వేరొకరిని ప్రేమించడం తప్పుకాదు.. మధ్యప్రదేశ్ హైకోర్టు

**భర్త కాకుండా మరో వ్యక్తిపై ప్రేమ, అనురాగం పెంచుకోవడం నేరం కాదన్న హైకోర్టు**

**శారీరక సంబంధం లేనంత వరకు వివాహేతర సంబంధంగా పరిగణించకూడదన్న న్యాయస్థానం**

**భరణం చెల్లించాల్సిందేనని స్పష్టీకరణ**

భర్త కాకుండా మరో వ్యక్తి పట్ల భార్య ప్రేమ, అనురాగం ప్రదర్శించడం నేరం కాదని మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు చెప్పింది. ఇద్దరి మధ్య శారీరక సంబంధం లేనంత వరకు దానిని వ్యభిచారంగా పరిగణించకూడదని స్పష్టం చేసింది. తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోందని, కాబట్టి ఆమె మనోవర్తికి అనర్హురాలన్న భర్త వాదనను జస్టిస్ జీఎస్ అహ్లూవాలియా కొట్టిపడేశారు.
ఆమె వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్టు రుజువైతే తప్ప మనోవర్తి, పోషణ భత్యం చెల్లించాల్సిందేనని న్యాయస్థానం స్పష్టం చేసింది. విడిగా ఉంటున్న భార్యకు మధ్యంతర భరణంగా నెలకు రూ. 4 వేలు చెల్లించాలన్న ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేసిన ఆయన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.
"ఎటువంటి శారీరక సంబంధం లేకుండా భార్య వేరొకరిపట్ల ప్రేమ, ఆప్యాయత కనబరుస్తుంటే, ఆమె వ్యభిచారం చేస్తున్నట్టు నిర్ధారించలేం" అని కోర్టు స్పష్టం చేసింది. భర్తకు అతి తక్కువ ఆదాయం వస్తుందన్న కారణంతో భరణాన్ని తిరస్కరించడం సరికాదని పేర్కొంది. తన రోజువారీ అవసరాలను కూడా తీర్చుకోలేనని తెలిసీ వివాహం చేసుకున్నట్టయితే అందుకు అతడే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొంది. అతడు సమర్థుడైతే తన భార్యను పోషించుకోవడానికి, లేదా ఆమెకు ఎంతోకొంత చెల్లించేందుకు సంపాదిస్తాడని న్యాయస్థానం స్పష్టం చేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ అప్‌డేట్.. నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు..!




రాధాకిషన్‌రావుకు హైకోర్టు, తిరుపతన్నకు సుప్రీంకోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చిందని.. ఈ క్రమంలో సంవత్సర కాలంగా చంచల్‌గూడా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ప్రణీత్‌రావుకు కండిషన్ బెయిల్ ఇవ్వాలని కోరడంతో.. వాదనలను పరిగణనలోకి తీసుకుని కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో లేటెస్ట్ అప్‌డేట్ ఇది. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన మాజీ %ణ్రూ% ప్రణీత్‌రావుకు బెయిల్ లభించింది. నాంపల్లి కోర్టు ఆయనకు ఫిబ్రవరి 14న బెయిల్ ఇచ్చింది. ప్రణీత్‌రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన ధర్మాసనం.. తాజాగా రెగ్యూలర్ బెయిల్ మంజూరు చేసింది.తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ %ణ్రూ% ప్రణీత్‌రావు ఏ2గా.. రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులోఉన్నారు. రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనల కంప్లీట్ చేశారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ విచారణకు అందుబాటులో లేకపోవడంతో.. ఆయన వెర్షన్ కోసం జడ్జి రమాకాంత్ విచారణను గురువారానికి వాయిదా వేశారు.గురువారం(ఫిబ్రవరి 13) పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు కూడా విన్న న్యాయమూర్తి తీర్పు రిజర్వ్ చేశారు. శుక్రవారం ఉదయం బెయిల్ మంజూరు చేస్తూ ఉత్వర్వులు ఇచ్చారు. ఇక ఈ కేసులో నిందితులుగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ అదనపు %ఙ్రా% తిరుపతన్న, ప్రభాకర రావు, భుజంగరావుకు అనారోగ్య కారణాల దృష్ట్యా మధ్యంతర బెయిల్ గతంలోనే పొందారు.

ప్రణీత్‌రావు తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో నిందితుడిగా ఉన్న భుజంగరావుకు బెయిల్ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. మధ్యంతర బెయిల్ గడువును ఉన్నత న్యాయస్థానం సైతం పొడిగించదని, అనంతరం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిందని తెలిపారు. విచారణ అవ్వలేదని పోలీసులు కౌంటర్ అఫిడవిట్ వేసినా.. పీపీ వాదనల్ని హైకోర్టు సమర్థించలేదని గుర్తుచేశారు. 90 రోజులు రిమాండ్ ఖైదీగా జైల్లో ఉన్న అనంతరం 167 %జాజ% కింద ప్రణీత్‌రావు దాఖలు చేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్‌ను 14వ అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు కొట్టివేశారని తెలిపారు..ఇక రాధాకిషన్‌రావుకు హైకోర్టు, తిరుపతన్నకు సుప్రీంకోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చిందని.. ఈ క్రమంలో సంవత్సర కాలంగా చంచల్‌గూడా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ప్రణీత్‌రావుకు కండిషన్ బెయిల్ ఇవ్వాలని కోరడంతో.. వాదనలను పరిగణనలోకి తీసుకుని కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# మహా కుంభమేళాకు 50 కోట్లు దాటిన భక్తులు...

## ఆ ఒక్కరోజే 8 కోట్ల భక్తుల పుణ్యస్నానాలు

**జనవరి 29న మౌని అమావాస్య రోజు అత్యధికంగా భక్తులు వచ్చినట్లు వెల్లడి**

**అమెరికా, రష్యా, ఇండోనేషియా, బ్రెజిల్, పాక్, బంగ్లాదేశ్ జనాభా కంటే కుంభమేళా భక్తులు ఎక్కువ అన్న ప్రభుత్వం**

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు ఇప్పటి వరకు వచ్చిన భక్తుల సంఖ్య 50 కోట్లు దాటిందని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. భారత్, చైనా మినహా మిగిలిన ప్రపంచ దేశాల జనాభాను దాటేసినట్లు తెలిపింది. కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువ అని తెలిపింది.

శుక్రవారం సాయంత్రానికి ప్రయాగ్‌రాజ్ వచ్చిన భక్తుల సంఖ్య 50 కోట్లు దాటిందని ప్రభుత్వం తెలిపింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక లేదా సామాజిక కార్యక్రమంలో కూడా ఈ స్థాయిలో జనం పాల్గొనలేదని తెలిపింది. ఈరోజు ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు 92 లక్షల మంది భక్తులు తరలి వచ్చినట్లు తెలిపింది. జనవరి 29న మౌని అమావాస్య రోజు దాదాపు 8 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది.


144 ఏళ్లకు ఓసారి వచ్చే మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభమై ఫిబ్రవరి 26న ముగియనుంది. కుంభమేళాకు 45 కోట్ల మంది వరకు భక్తులు వస్తారని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. కానీ మరో పన్నెండు రోజులు ఉండగానే భక్తుల సంఖ్య 50 కోట్లను దాటింది. ఇదిలా ఉండగా, కుంభమేళా విషయమై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై ఉత్తర ప్రదేశ్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. అసత్య సమాచారం, తప్పుదోవ పట్టించే వీడియోలు వ్యాప్తి చేస్తున్న వారిపై చర్యలు

## అమరవీరులకు నివాళులు అర్పించిన విద్యార్థులు




**సత్యమేవజయతే నారాయణఖేడ్**పుల్వామా దాడిలో అమరులైన అమరవీరులకు నారాయణఖేడ్ పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ డి.ఓంప్రకాశ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి అమరవీరులకు నివాళులు అర్పించారు.గురువారం పాఠశాల లో విద్యార్థులతో కలసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారతదేశంలో పుల్వామా దాడి జరిగి ఆరు సంవత్సరాలైన ఫిబ్రవరి 14 నేటికి మరవరాని రోజన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రవళిక, వైస్ ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయులు స్వప్న, మమత ,లక్ష్మి ,సుధారాణి కీర్తన ,నవిత తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజికవర్గం కల్హేర్ మండల్ మిరాన్ పేట్ గ్రామానికి చెందిన నిరుడీ జాన్ కుమారుడి వివాహ వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## దేశానికి అన్నం పెట్టే రైతన్న పరిస్థితి చూడండి



**సత్యమేవజయతే తెలంగాణ**దేశం అభివృద్ధి చెందటం అంటే ఎమ్మెల్యేలు, ఎంపి లు కోట్లాది రూపాయలు సంపాదించటం, ఫార్మ్ హౌస్ లు కట్టుకోవటం కాదు. బుల్లెట్ ట్రైన్ లు, 6 వే, 4 వే రోడ్లు వెయ్యటం కాదు. రైతన్న పురుగుల మందు నోట్లో పోసుకోకుండా చూడటం, పొలంలోనే ఉరి వేసుకోకుండా చూడటం.ఉమ్మడి నల్గొండ జిల్లా కుడకుడ గ్రామంలో సాగునీరు లేక పంట ఎండిపోవడంతో పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ రైతు లక్ష్మయ్య

## అనుమానాస్పద వ్యక్తి మృతదేహం లభ్యం



**సత్యమేవజయతే అల్లాదుర్గ్** : ముసిరి గబేతమ్మ భర్త పేరు యాదయ్య కులం ముదిరాజ్ గ్రామం కాగితంపల్లి శుక్రవారం ఉదయం 10:30 నిమిషాలకు ఫిర్యాదు చేసింది ఏమనగా తన తండ్రి ఆగు ముసిరి మల్లయ్య వయసు 50 సంవత్సరాలు గురువారం నాడు ఉదయం 9:30 నిమిషాలకు ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు శుక్రవారం తేదీ 14 పిభ్రవరి 2025 రోజు ఉదయం 7 గంటల ప్రాంతంలో తన తండ్రి మల్లయ్య సీతానగర్ గ్రామ శివారులో బోరంచ విట్టల్ వ్యవసాయ భూమి వద్ద రోడ్డు పక్కన చనిపోయి పడి ఉన్నాడని గ్రామస్తులు ద్వారా తెలుసుకొని అక్కడికి వెళ్లి చూడగా తన తండ్రి మల్లయ్య రోడ్డు పక్కన చనిపోయి పడి ఉన్నాడు. తండ్రి ఏ విధంగా మరణించాడో తనకు మరియు తన కుటుంబ సభ్యులకు అనుమానం కలదని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## రంగరాజన్ ను పరామర్శించిన యాంకర్ శ్యామల

**ఇటీవల చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్ పై దాడి**

**ఈ ఘటనను వైసీపీ ఖండిస్తోందన్న శ్యామల**

**రంగరాజన్ కు అందరం అండగా ఉంటామని వెల్లడి**

వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల నేడు చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను కలిశారు. ఇటీవల దాడి జరగడం పట్ల ఆయనను పరామర్శించారు. రంగరాజన్ వంటి గౌరవనీయ వ్యక్తిపై దాడి జరగడాన్ని వైసీపీ తీవ్రంగా ఖండిస్తున్నట్టు శ్యామల తెలిపారు. మత సామరస్యం కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. అర్చకుల భద్రతకు సంబంధించిన ఈ ఘటనపై ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ ఎల్లప్పుడూ న్యాయానికి, ధర్మానికి అండగా ఉంటుందని మరోసారి స్పష్టం చేస్తున్నామని తెలిపారు. "రంగరాజన్ ఎలాంటి వారు అనేది చిలుకూరు ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికి తెలుసు. ఆయన నాకు చాలాకాలం నుంచి వ్యక్తిగతంగా తెలుసు. ఆయన ఏ రోజూ ఎవరితోనూ తప్పుగా ప్రవర్తించలేదు. అందరికీ స్వామి దర్శనం అందాలని కోరుకునే వ్యక్తి ఆయన. నడవలేని వాళ్లను చేతుల మీద మోసుకుంటూ తీసుకువచ్చి స్వామివారి దర్శనం చేయిస్తారు.

సత్యమేవ జయతే

శుక్రవారం14 ఫిబ్రవరి 2025

## ఎడిటోరియల్

# నొప్పించక, తానొవ్వక



అగ్రరాజ్యాధిపతిగా రెండోసారి అధికారంలోకి వచ్చాక డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న అనేక నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. అంతకుమించి, ప్రపంచ దేశాల మీద అవి ప్రతికూల ప్రభావాన్ని కనబరుస్తున్నాయనడంలో సందేహం లేదు. ఈ జాబితాలో చిరకాల మిత్రదేశం భారత్ కూడా ఉండటమే ఆందోళన కలిగిస్తున్న విషయం. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, ట్రంప్ మధ్య గురువారం జరగబోతున్న ద్వైపాక్షిక సమావేశానికి ఎనలేని ప్రాధాన్యం ఏర్పడింది. వాషింగ్టన్ వేదికగా జరగబోయే ఈ భేటీలో అక్రమ వలసలు, సుంకాల విధింపు, రక్షణరంగ సహకారం వంటి అనేక కీలక విషయాలు చర్చకు వచ్చే ఆస్కారం ఉన్నందున ఎవరిది పైచేయి అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. 'ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో ఆయన ప్రభుత్వం భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడటానికి సహకరించింది. ఇప్పుడు దాన్ని కొనసాగించే అవకాశం లభించింది' అంటూ ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ, అది అంత సులభంగా జరిగే పనికాదనే సంగతి తాజా పరిణామాలను బట్టి స్పష్టమవుతోంది. వాస్తవానికి ఇరువురు అగ్రనేతల మధ్య స్నేహసంబంధాలు ఉన్నప్పటికీ, అగ్రరాజ్యానికి ఆసియాలో భారత్ చెప్పుకోదగిన మిత్రదేశమన్న సంగతి జగమెరిగిన సత్యమైనప్పటికీ, భారత్ పట్ల ట్రంప్ వైఖరిలో మార్పు వచ్చిందనేది వాస్తవం. సహజంగానే దూకుడుతో వ్యవహరిస్తూ, దుందుడుకు నిర్ణయాలు తీసుకునే స్వభావం గల ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక మరింత అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచ దేశాల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు. వచ్చీ రాగానే అక్రమ వలసదారులపై విరుచుకుపడటమే కాదు, ఒక్కొక్కరిపై అధికమొత్తంలో డబ్బు వెచ్చించి, సంకెళ్లు వేసి మరీ తిరుగుటపాలో పంపిస్తున్నారు. ఈ విషయంలో భారత్‌కూ ఆయన మినహాయింపు ఇవ్వలేదు. అంతేకాదు, కీలక వాణిజ్య భాగస్వామిగా ఉన్న భారత్ పై అధిక సుంకాలు విధించేందుకు సైతం రంగం సిద్ధం చేస్తున్నారు. గడచిన ఆర్థిక సంవత్సరం భారత్– అమెరికా దేశాల మధ్య 120 బిలియన్ డాలర్ల మేరకు వాణిజ్యం జరిగింది. ఇందులో భారత్ ఎగుమతుల కంటే, అమెరికానుంచి దిగుమతయ్యే ఉత్పత్తుల వాటాయే ఎక్కువ. అయినా ఇవేమీ ఆయనకు పట్టడం లేదు. అమెరికా ఉత్పత్తులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందంటూ విమర్శించే ట్రంప్, అవకాశం వచ్చినప్పుడల్లా భారత్‌ను 'టారిఫ్ కింగ్' గా ఎద్దేవా చేస్తూ ఉంటారు. కానీ, అధిక సుంకాలు విధించడంలో అమెరికా తక్కువేం తినలేదు. ఆ దేశంనుంచి దిగుమతయ్యే విస్కీలాంటి ఉత్పత్తులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తుంటే, పొగాకు వంటి భారతీయ ఉత్పత్తులపై అమెరికా అంతకు రెట్టింపు సుంకాలు వసూలు చేస్తోంది. ఈ విషయంలో అగ్రరాజ్యంతో కలహానికి కాలు దువ్వకుండా, భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. బడ్జెట్లో లగ్జరీ కార్లు, మోటార్ సైకిళ్లు, లిథియం అయాన్ బ్యాటరీలు, సెల్ ఫోన్ విడిభాగాలపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించడం ద్వారా ట్రంప్ కోపాన్ని తగ్గించే దిశగా పలు చర్యలు చేపట్టింది. దీనివల్ల హార్లే డేవిడ్సన్, టెస్లా, యాపిల్ వంటి అనేక అమెరికన్ కంపెనీలకు లాభం చేకూరుతుంది. ఇదే విషయాన్ని ద్వైపాక్షిక భేటీలో ప్రస్తావించి, సుంకాల విధింపు విషయమై పరస్పర ఒడంబడికను కుదుర్చుకుని, వాణిజ్యబంధాన్ని బలోపేతం చేసుకునే దిశగా ప్రధాని అడుగులు వేస్తారని ఆశించవచ్చు. భారత్– అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంలో రక్షణరంగ సహకారం కూడా కీలకమైనది. ఇప్పటికే చినూక్ హెలికాప్టర్లు, సాయుధ డ్రోన్లు వంటి వాటిని అమెరికా నుంచి దిగుమతి చేసుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన భారత్, యుద్ధ విమానాల కొనుగోలు విషయంలో అమెరికా ఒత్తిళ్లకు లొంగడం లేదు. ఫ్రెంచ్ రఫేల్, రష్యన్ సుఖోయ్ విమానాలవైపు మొగ్గు చూపిస్తున్న భారత్‌ను దారికి తెచ్చుకుని తమ అధునాతన ఫైటర్ జెట్లను ఇండియాకు విక్రయించాలన్నది అమెరికా అభిమతం. ఈ విషయంలో ట్రంప్ బుట్టలో పడకుండా నేర్పుగా వ్యవహరించడం ముఖ్యం. అగ్రనేతల భేటీలో హెచ్1బి వీసాల విషయం కూడా ప్రధానంగా చర్చకు వచ్చే ఆస్కారం ఉంది. తమ దేశానికి నిపుణుల అవసరం ఉందని ట్రంప్ స్వయంగా అంగీకరించిన నేపథ్యంలో హెచ్1బి వీసాలపై అమెరికాకు వెళ్లే భారతీయ టెక్ నిపుణులకు ఆటంకాలు ఎదురుకాకుండా చూడవలసిన అవసరం ఉంది. తన మాట వినని దేశాలను నయానో భయానో దారికి తెచ్చుకోవడం ట్రంప్ నైజం. అధిక సుంకాలు విధిస్తామని భయపెట్టి కొలంబియా, మెక్సికోలను దారికి తెచ్చుకున్నట్లే భారత్‌ను కూడా గుప్పిట్లో పెట్టుకోవాలనుకుంటున్న ట్రంప్ ఎత్తుగడలకు చిత్తుకాకుండా నొప్పించక తానొవ్వక అన్న చందంగా నేర్పరితనంతో కాగల కార్యాన్ని సాధించుకురావలసిన అవసరం ఉంది.

# ఆప్ ఓటమితో పంజాబ్‌పై నీలినీడలు





27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో తిరిగి అధికారంలోకి వచ్చిన బిజెపి ఇప్పుడు ఆప్‌ను బలహీనపరచగలననే ధీమాతో ఉన్నట్లు కనిపి స్తున్నది. మరిన్ని అవినీతి కేసులతో ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. అదే విధంగా పంజాబ్‌లో ఆప్‌లో చీలికలు తీసుకువచ్చే ప్రయత్నం చేయవచ్చనే ఊహాగా నాలకు ఆస్కారం ఏర్పడుతుంది. అందుకే మన్ ఏక్‌నాథ్ షిండేగా మారవచ్చని బజ్వా ఆరో పించారు. బిజెపి కూడా పంజాబ్‌లో తాను ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేకపోతు న్నానని గ్రహించింది. సుదీర్ఘకాలం అకాలీదళ్ తో పొత్తు ఏర్పర్చుకున్నప్పటికీ పట్టణ ప్రాంతా లలో కొన్ని సీట్లను మించి గ్రామీణ ప్రాంతాలలోకి చొచ్చుకువెళ్లలేకపోయింది. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం కూలిపోవడంతో ఆ పార్టీ అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం పంజాబ్‌లో ప్రభుత్వ మనుగడపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఓటమినుండి కోలుకోకముందే హడావుడిగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం ఢిల్లీలో పంజాబ్ పార్టీ ఎంఎల్ఎల సమావేశం ఏర్పాటు చేయడం గమనిస్తే ఆయనలో కంగారు కనిపిస్తుంది. ఈ సందర్భంగా పలు ఊహాగానాలు కూడా వెలువడుతున్నాయి. బిజెపి సైతం తమ తర్వాతి లక్ష్యం పశ్చిమ బెంగాల్, పంజాబ్ అని చెప్పడం గమనార్హం. పశ్చిమ బెంగాల్‌లో అయితే వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు జరగవలసి ఉండడంతో ఆ రాష్ట్రంపై దృష్టి సారించడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ మరో రెండేళ్ల పదవీకాలం ఉన్న పంజాబ్ ప్రభుత్వంపై దృష్టి సారించడం అంటే ప్రభుత్వాన్ని అస్థిరం కావించే ప్రయత్నం చేస్తారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఈ సందర్భంగా పంజాబ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు ప్రతాప్ సింగ్ బజ్వా చేస్తున్న ప్రకటనలు గందరగోళం కలిగిస్తున్నాయి. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ బిజెపికి తదుపరి 'ఏక్‌నాథ్ షిండే' అని చెప్పడం ద్వారా ముఖ్యమంత్రి ద్వారానే ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రయత్నం చేస్తారా? అనే అనుమానం కలుగుతుంది. మరోవంక, ఆయనే 30 మంది ఆప్ ఎంఎల్ఎలు కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నారని అంటూ కలకలం రేపారు. అయితే, ఆయన ప్రకటనలను మాన్ ఖండించారు అనుకోండి. ఇట్లా ఉండగా, మాన్‌ను ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించేందుకు స్వయంగా కేజ్రీవాల్ నిర్ణయించుకున్నారని అంటూ ఢిల్లీలో ఎంఎల్ఎ గా ఎన్నికైన బిజెపి నేత మంజీందర్ సింగ్ సిర్సా ఆరోపణలు చేశారు. తానే పంజాబ్ ముఖ్యమంత్రి కావాలని కేజ్రీవాల్ చూస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఏదేమైనా ఢిల్లీ ప్రభుత్వం కోల్పోవడంతో కేజ్రీవాల్ ఇక ఎక్కువగా పంజాబ్ ప్రభుత్వంపై దృష్టి సారిస్తారన్నది మాత్రం యదార్థం. దానితో అక్కడి ప్రభుత్వం ఆయన కనుసన్నలలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఆప్ రాజకీయ కార్యకలాపాలకు అవసరమైన వనరులను సమకూర్చాల్సిన బాధ్యత కూడా మొత్తంగా పంజాబ్ ఆప్‌పై పడుతుంది. పైగా, పుష్కర కాలంగా ఆప్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన 'ఢిల్లీ మోడల్' తాజా ఎన్నికల్లో విఫలమైంది. ఆ పేరుతో ఓట్లు రాబట్టడం ఇంకేమాత్రం సాధ్యం కాదని వెల్లడైంది. పంజాబ్‌లో సైతం 'ఢిల్లీ మోడల్' పేరుతో అధికారంలోకి వచ్చారు. అందుకనే పంజాబ్‌లో తమ ఎత్తుగడలను మార్చుకొనని పక్షంలో 2027లో జరిగే ఎన్నికలలో నెగ్గుకు రావడం సాధ్యం కాదు. దానితో ప్రభుత్వ ప్రాధాన్యతలను పూర్తిగా మార్చుకోవలసి ఉంది. అయితే మహారాష్ట్రలో మాదిరిగా మరో ఏక్‌నాథ్ షిండే ద్వారా పంజాబ్ లో ప్రభుత్వం ఏర్పాటు చేయడం బిజెపికి సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే ఇక్కడ బిజెపికి ఇద్దరు మాత్రమే ఎంఎల్ఎలు ఉన్నారు. ఒక్క ఎంపి కూడా లేరు.

మహారాష్ట్రలో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయలేక పోయినా వరుసగా మూడు ఎన్నికలలో అతిపెద్ద పార్టీగా ఏర్పడింది. దానితో అక్కడ రాజకీయంగా ఆధిపత్యంలో ఉండగలిగింది. పైగా, ఆప్ తర్వాత అన్ని వర్గాలలో చెప్పుకోదగిన బలం ఉన్న పార్టీ కాంగ్రెస్ అయినప్పటికీ ఆ పార్టీలో వర్గాలకు అంతులేదు. ఒక నాయకుడంటే మరో నాయకుడికి పడదు. కొత్తగా ఆప్ నాయకులను చేర్చుకొంటే మరో కుంపటి ఏర్పాటు చేసుకున్నట్లు కాగలదు. అయితే, అరుణాచల్‌ప్రదేశ్ మోడల్‌లో పంజాబ్ ప్రభుత్వంపై బిజెపి కన్నేసే అవకాశం లేకపోలేదని పరిశీలకులు భావిస్తున్నారు. 2014 అరుణాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించింది. రెండేళ్ల తర్వాత సిఎం నబమ్ తుకి తప్ప మిగతా కాంగ్రెస్ ఎంఎల్ఎలందరూ పార్టీ నుంచి విడిపోయి పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్‌లో చేరారు. ఈ ఎంఎల్ఎలలో ఎక్కువ మంది కొన్ని నెలల తర్వాత బిజెపిలో విలీనం అయ్యారు. ఆ విధంగా బిజెపి ప్రభుత్వం ఏర్పడింది. కెప్టెన్ అమరీందర్ సింగ్ పంజాబ్ లోక్ కాంగ్రెస్ పార్టీతో బిజెపి ఇప్పటికే విలీనమై అటువంటి ఓ ప్రయత్నం చేసింది. అయినా ప్రయోజనం లేకపోయింది. 2022లో పంజాబ్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆప్ ఇప్పటివరకు చీలికల నుండి సురక్షితంగా ఉంది. వ్యక్తిగత ఎంఎల్ఎలు కూడా పెద్దగా ఫిరాయింపులకు పాల్పడిన దాఖలాలు లేవు. ఢిల్లీలో కూడా, 2025 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొంతమంది నాయకులు బిజెపిలో చేరడం తప్ప, ఆప్ పెద్దగా చీలికలకు గురికాలేదు. 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో తిరిగి అధికారంలోకి వచ్చిన బిజెపి ఇప్పుడు ఆప్‌ను బలహీనపరచగలననే ధీమాతో ఉన్నట్లు కనిపిస్తున్నది. మరిన్ని అవినీతి కేసులతో ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. అదే విధంగా పంజాబ్‌లో ఆప్‌లో చీలికలు తీసుకువచ్చే ప్రయత్నం చేయవచ్చనే ఊహాగానాలకు ఆస్కారం ఏర్పడుతుంది. అందుకే మన్ ఏక్‌నాథ్ షిండేగా మారవచ్చని బజ్వా ఆరోపించారు. బిజెపి కూడా పంజాబ్‌లో తాను ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేకపోతున్నానని గ్రహించింది. సుదీర్ఘకాలం అకాలీదళ్‌తో పొత్తు ఏర్పర్చుకున్నప్పటికీ పట్టణ ప్రాంతాలలో కొన్ని సీట్లను మించి గ్రామీణ ప్రాంతాలలోకి చొచ్చుకువెళ్లలేకపోయింది. కాబట్టి రాష్ట్రంలో బలం పెంచుకునేందుకు ఇప్పుడు బిజెపికి ఏకైక మార్గం రాష్ట్రంలోని ఇతర 3 పార్టీలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ (ఆప్, కాంగ్రెస్, ఎస్ఎడి) పార్టీలలో చీలికలు తీసుకు రావడమే. అయితే, 2020–21 రైతుల నిరసన సమయంలో మాదిరిగా ఇప్పుడు పంజాబ్‌లో బిజెపి పట్ల ప్రతికూలత అంత తీవ్రంగా ఉండకపోవచ్చు గాని, చెప్పుకోదగినంతగా ఉంది. ముఖ్యంగా గ్రామీణ సిక్కు జనాభాలో ప్రతికూలత ఎక్కువగా ఉంది. అందువల్ల, ఎవరైనా బిజెపితో చేతులు కలపడానికి ఆప్ లేదా కాంగ్రెస్ లేదా ఎస్ఎడిలను విభజించినట్లయితే, కనీసం గ్రామీణ ఓటర్లలో రాజకీయంగా నష్టం వాటిల్లుతుంది. ఉదాహరణకు, పంజాబ్‌లో లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి బలమైన అభ్యర్థి రవ్‌నీత్ బిట్టు లూథియానాలోని గ్రామీణ ప్రాంతాలలో దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చింది. సిక్కు ఓటర్లలో బిజెపి పట్ల నెలకొన్న ప్రతికూలత సైతం పంజాబ్‌లో ఆ పార్టీ విస్తరణకు అడ్డంకిగా నెలకొంది.

ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి సిక్కు అభ్యర్థులు చాలా మంది గెలిచారు. రాజౌరి గార్డెన్ నుండి మంజిందర్ సింగ్ సిర్సా, గాంధీనగర్ నుండి అరవిందర్ సింగ్ లవ్లీ, జంగ్పురా నుండి తర్విందర్ మార్వా వంటి వారు గెలుపొందగారు. ఆప్ సిక్కు అభ్యర్థులలో తిలక్ నగర్ నుండి జ్నల్ సింగ్, చాందిని చౌక్ నుండి పునర్దీప్ సింగ్ సాహ్నీ గెలుపొందారు. ఆప్ నుండి సురీందర్ పాల్ సింగ్ బిట్టూ, జితేందర్ సింగ్ షంటి వరుసగా తిమార్పూర్, షాదరాలో బిజెపి చేతిలో తృటిలో ఓడిపోయారు. అయితే, సిక్కులలో బిజెపి ఇప్పటికీ గణనీయమైన తేడాతో వెనుకబడి ఉండవచ్చని సర్వేలు సూచిస్తున్నాయి. యాక్సిస్ మైఇండియా ఎగ్జిట్ పోల్ ప్రకారం 69 శాతం సిక్కులు ఆప్‌కు ఓటు వేయగా, 24 శాతం మంది బిజెపికి ఓటు వేశారు. సివోటర్ సర్వే ప్రకారం 49 శాతం సిక్కులు ఆప్‌కు ఓటు వేయగా, బిజెపికి 34 శాతం మంది ఓటు వేశారు. సిర్సా, లవ్లీ, మార్వా వంటి బలమైన సిక్కు అభ్యర్థులు ఉన్న ప్రదేశాలలో ఆ వర్గం బిజెపికి మద్దతు ఇచ్చి ఉండవచ్చు, అయితే ఇతర చాలా స్థానాల్లో ఆప్ మొదటి ప్రాధాన్యతను పొందింది.

ఢిల్లీ సిక్కులు పంజాబ్‌లోని వారి కంటే భిన్నమైన ఓటింగ్ సరళిని కలిగి ఉన్నప్పటికీ, జాతీయ రాజధానిలో సిక్కులలో ఆప్ ఇప్పటికీ నంబర్ వన్ ఎంపికగా ఉందన్నది వాస్తవం. రెండు సర్వేల ప్రకారం కాంగ్రెస్‌కు మద్దతు 5 శాతం కంటే తక్కువకు తగ్గింది. ఈ వాస్తవాలు పంజాబ్ లో ఆప్‌కు బలమైన ప్రాతిపదిక ఏర్పాటుకు దారితీస్తుంది. మరోవంక, అకాలీదళ్ తీవ్రమైన నాయకత్వ సంక్షోభంలో మునిగిపోవడం సైతం ఆ పార్టీకి కలిసి వస్తుంది. మరోవంక, కేజ్రీవాల్, ముఖ్యమంత్రి మాన్‌ల మధ్య ఎన్నడూ ఎటువంటి విభేదాలు తలెత్తిన సందర్భాలు లేవు. కేజ్రీవాల్‌కు నమ్మినబంటుగా వ్యవహరిస్తున్నారు. పైగా, ఇప్పుడు ఢిల్లీ ప్రభుత్వం లేకపోవడంతో మొత్తం ఆప్ పంజాబ్ ప్రభుత్వంపై ఆధారపడాల్సి ఉంటుంది. దానితో ఆప్‌లో మాన్ ప్రాధాన్యత మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇటువంటి సమయంలో ఆ ప్రభుత్వాన్ని అస్థిర పరచేందుకు ఆప్ నుండి ప్రయత్నాలు జరిగే అవకాశాలు తక్కువ. ఇంకోవైపు, కేజ్రీవాల్, ఆప్ ఢిల్లీ నాయకత్వంతో పోలిస్తే, పంజాబ్ ముఖ్యమంత్రి మాన్ కేంద్రంతో మెరుగైన సంబంధాలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వపరంగా ఎటువంటి ఘర్షణలకు దిగడం లేదు. అమృత్‌పాల్ సింగ్, అతని సంస్థ వారిస్ పంజాబ్ దేపై జరిగిన అణచివేతలో, పంజాబ్ పోలీసులు కేంద్రంతో సన్నిహిత సమన్వయంతో పని చేశారు. అమృత్‌పాల్, అతని సన్నిహితులను అసోంలోని దిబ్రుగఢ్ జైలుకు పంపడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చురుకైన సమన్వయం లేకుండా జరిగేది కాదు. అయితే, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షాల ఎత్తుగడలు ఇప్పుడు ఏ విధంగా ఉంటాయో అన్న విషయమై పంజాబ్ పరిణామాలు ఆధారపడి ఉండే అవకాశం ఉంది. వారు నిజంగా పంజాబ్‌లో 'ఏక్‌నాథ్ షిండే మోడల్'ను ప్రయత్నిస్తారా? అనే దానిపై చాలా ఆధారపడి ఉంటుంది. ఆప్ బలహీనపడితే, పంజాబ్‌లో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యం అవుతుంది. అయితే, మాజీ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ చన్నీ, ప్రతిపక్ష నాయకుడు ప్రతాప్ బజ్వా, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా వారింగ్‌ల మధ్య కొనసాగుతున్న ఆధిపత్య పోరాటం ఆ పార్టీని మరింత బలహీనపరిచే అవకాశం ఉంది.

# గిరిజన జాతరకు తరగని ఆదరణ



దేశమాతృ గౌరవాన్నికాపాడే సమున్నత ఆశయ సాధనకోసం జీవితాలను త్యాగం చేసిన సమ్మక్క, సారలమ్మలను దైవాంశ సంభూతులుగా ఎంచి, ఉత్తర తెలంగాణ జానపదులు తమ ఆరాధ్యదైవాలుగా కొలవడం సదాచారంగా మారింది. దాదాపు 900 సంవత్సరాల చారిత్రక నేపథ్యం కలిగిన వన దేవతల జాతర పూర్తిగా గిరిజన సాంప్రదాయంలోనే సాగుతుంది. అయితే గిరిజనులే కాక, గిరిజనేతరులు సైతం గద్దెలెక్కిన దేవతలను కొలవడం వంశపారంపర్య ఆచరణగా కొనసాగుతున్నది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సమ్మక్క– సారలమ్మ మేడారం జాతర ప్రతి రెండేళ్లకోసారి వైభవంగా జరుగుతుంది. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మల సంబంధిత జాతర వేడుకలు వరుసగా ఒక ఏడు పెద్ద, మరో ఏడు చిన్న జాతరల కార్యక్రమాలు ప్రతి ఏటా జరుగుతాయి. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ చిన్న జాతరలో అధిక సంఖ్యాకులయిన సాంప్రదాయ భక్తులు పాల్గొనడం వంశ పారంపర్య, సనాతన సంప్రదాయ ఆచరణ. లక్షలాది మందిని ఆకర్షించే మేడారంలో గురువులు లేదా స్వామీజీల లాంటి వారు, మహిమాన్వితులుగా భావించబడే వారు ఎవరూ ఉండరు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద కేవలం ఒకనాడు నిరక్షరాస్యులుగా, నేడు ప్రాపంచిక విషయాలపై అవగాహన ఉన్నట్లు కనిపించే గిరిజన పూజారులు మాత్రమే ఉంటారు. పరాధీనులు కావడానికి అంగీకరించక, తల ఒగ్గక, లక్ష్యం కోసం ఆత్మార్పణం గావించిన సమ్మక్క, సారలమ్మలను దైవాలకు ప్రతిరూపాలుగా భావించే గిరిజనులు, సంప్రదాయ ఆచారాసక్తులు వనదేవతల జాతరకు శతాబ్దాలుగా శ్రమకోర్చి పిల్లాపాపలతో తరలివెళ్ళడం వెనుక కోట్లాదిమంది భక్తుల మొక్కవోని విశ్వాసం ఉంది. మొదటిసారి మేడారంలో సమ్మక్క, సారలమ్మను దర్శించుకునేవారు తప్పనిసరిగా మరుసటి జాతరకు వస్తారని, దీనికి కారణం ఒకసారి దర్శనం చేసుకున్న వారికి కోరిన కోర్కెలు తీరడం, అటుంచి మానసిక ప్రశాంతత, తమలో ఏదో తెలియని కొత్త చైతన్యం రావడమేనని అనుభవజ్ఞులైన భక్తుల భావన. మేడారం జాతర గిరిజన సాంప్రదా యాలకు ప్రతీక. సంస్కృతి ప్రియు లకు నిజమైన పండుగ. సామూ హిక భాగస్వామ్యానికి వేదిక. పూన కాలతో ఊగిపోయే శివసత్తులు, సంప్రదాయ వంశపారంపర్య ఆచరణలో భాగంగా జాతరకు ముందునుండే ఏర్పాట్లలో నిమగ్నమై ఉండడం, ముందుగానే ఎన్ని అసౌకర్యాలున్నా గుడారాలు వేసుకొని వేచి ఉండడం, నిలువెత్తు బంగారం (బెల్లం) తో రావడం, జంపన్న వాగులో స్నానాలు, వాయిద్యాల విన్యాసాలు, నిరంతర జంతుబలులు, అమ్మవార్లకు మొక్కులు కలగలిపి మేడారం జాతర గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమై నిలుస్తున్నది. దేశవిదేశీ సందర్శకులను, భక్తులను, యాత్రికులను, చారిత్రక పరిశోధకులను, ఫోటో గ్రాఫర్లను, జర్నలిస్టులను ఈ జాతర ఎంతగానో ఆకర్షిస్తున్నది. రుజువుకు అందనంత ప్రాచీనకాలం నుండి మేడారం జాతరకు ఎడ్లబండ్లపై రాకపోకలు ప్రధానంగా జరిగేవి. ఎడ్ల బండ్ల ద్వారా జంపన్న వాగులో నుండి మేడారం చేరుకోవాలనేది స్థానిక గిరిజనుల సాంప్రదాయ ఆచరణ. అయితే, 1996 నుండి జంపన్న వాగుపై భక్తుల స్నానాలకు అనువుగా స్నాన ఘట్టాలు వాగు పొడవునా నిర్మించడంతో జంపన్న వాగు దాటడానికి అనువుగా లేకపోవడం కారణంగా ఎడ్లబండ్ల సంఖ్య 90% తగ్గింది. అయినా కొందరు పాత పద్ధతిలోనే, ప్రస్తుతం వందల సంఖ్యలో మాత్రమే ఎడ్ల బండ్లపై జాతరకు వస్తున్నారు. మొట్ట మొదటి సారిగా 1998లో నాటి అవిభక్త రాష్ట్ర ప్రభుత్వం మేడారంతో పాటు పరిసర గ్రామాలలో కూడా అంతర్గత బిటి, సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టడంతో దుమ్ములేసే అవకాశం గణనీయంగా తగ్గింది. ఇటీవలి కాలం లో కోట్లాది రూపాయల నిధులతో సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వ కృషి జరిగిన క్రమంలో, రెండేళ్ల కోసారి జరిగే జాతర సమయంలో వచ్చే భక్తులు మేడారానికి రవాణా మార్గాలు కూడా మెరుగవడంతో తాము అనుకున్నపుడు, ఎప్పుడంటే అప్పుడు వెళ్లి సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనాలు చేసుకుంటున్నారు. గోదావరిపై వంతెనల నిర్మాణంతో పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు.

విస్తృతమైన సోషల్ మీడియా ద్వారా మేడారం జాతర ప్రపంచ వ్యాపితం అయింది. గిరిజన జాతరగా మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతరను ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు నిర్వహించేందుకు కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క %–% సారలమ్మ జాతర ఘనంగా జరుగనుంది. జాతరలో భాగంగా నాలుగు రోజులపాటు వివిధ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించనున్నారు. నాలుగు రోజులలో ఏరోజు ప్రత్యేకత ఆ రోజుకు ఉంది. ఉత్తర తెలంగాణ నుండి అధిక సంఖ్యాకులైన భక్తులు ఈ జాతరకు సనాతన సంప్రదాయ వారసత్వ ఆచారంలో భాగంగా క్రమం తప్పకుండా వెళ్లడం పరిపాటి. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. ఈసారి ఫిబ్రవరి 12, 13, 14, 15వ తేదీలలో సమ్మక్క సారక్క మినీ మేడారం జాతర నిర్వహించేందుకు ఆదివాసీ పూజారులు వారం రోజుల ముందే ఆదివాసీల ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ కుంభమేళ మేడారం మహా జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. అయితే మహా జాతర జరిగిన మరుసటి యేట ఆదివాసీలు పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఆదివాసీల పండుగ మినీ జాతరగా ప్రాశస్త్యంలోకి వచ్చింది. బుధవారం రోజున మేడారంతో పాటు అనుబంధ గ్రామాలు, ఆలయాలతో ఊరుకట్టు నిర్వహించి, ఆలయాలను శుద్ధి చేసి సంప్రదాయబద్ధంగా పూజలు చేయడం ఆనవాయితీ. ఫిబ్రవరి 12న మండ మెలిగే పండుగ, 13వ తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె, 14వ తేదీన సమ్మక్క గద్దె శుద్ధి చేసి సమ్మక్క –సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతిస్తామని చెప్పారు. మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురారు. కానీ, గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. దీంతో మహా జాతర సమాప్తమవుతుంది.

# ఇది రైలు కాదు.. పట్టాలపై నడిచే శీష్‌మహల్..

# ఒక్క టికెట్ ధర రూ.21లక్షలు.. !

ఇది రైలు కాదు.. పట్టాలపై నడిచే శీష్‌మహల్.. ఒక్క టికెట్ ధర రూ.21లక్షలు.. ! అందులో ఎక్కితే ఉంటుందీ..

ఎక్స్‌ప్రెస్ రైల్లో రెండు రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. వాటి పేరు మోర్ మహల్, రంగ్ మహల్. ఈ రెస్టారెంట్లలో రాయల్ ఫుడ్ నుండి ఇండియన్, ఫారిన్, కాంటినెంటల్, మేవారీ వరకు అన్ని రకాల ఆహార పదార్థాలు వడ్డిస్తారు. ఆహారాన్ని వడ్డించడానికి 24 క్యారెట్ల బంగారు పూత పూసిన పాత్రలను ఉపయోగిస్తారు. ఈ రైలులో బాత్రూమ్ నుండి షవర్ తో బెడ్ రూమ్, మినీ బార్, లైవ్ టీవీ మొదలైన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో%భారతదేశంలో ప్రతిరోజూ వేలాది రైళ్లు పట్టాలపై నడుస్తాయి. ఆ రైలు ఛార్జీ ఆయా కోచ్‌ను బట్టి వసూలు చేయబడుతుంది. కొన్ని ఛార్జీలు వందలలో, మరికొన్ని వేలలో ఉంటాయి. కానీ, ఈరోజు మనం మాట్లాడుకోబోయే రైలు ఛార్జీ లక్షల్లో ఉంటుంది. అంత డబ్బుతో మీరు ఒక ఫ్లాట్ లేదా లగ్జరీ కారు కొనుక్కోవచ్చు. కానీ, ఇంత భారీగా ఛార్జీలు వసూలు చేస్తున్నారంటే.. ఈ రైలులో ఏదో ప్రత్యేకత ఉండాలి. అవును మీ డౌట్ నిజమే.. ఈ రైలులో మీరు రాజులు, మహారాజుల అనుభూతిని పొందుతారు. ఇది భారతదేశంలోని అత్యంత ఖరీదైన రైళ్లలో ఒకటి. ప్రయాణ సమయంలో ప్రయాణీకులకు అందించే విలాసవంతమైన సౌకర్యాలు అంతలా ఉంటాయి. కాబట్టి.. ప్రజలు కూడా ఖర్చు ఎక్కువైనా సరే.. సంతోషంగా లక్షల్లో చార్జీలు చెల్లించడానికి సిద్ధపడుతున్నారు.

భారతదేశంలోని ఈ రైలు ఛార్జీలు ఫైవ్ స్టార్ హోటళ్ల ఛార్జీలతో పోటీపడతాయి. భారతదేశంలో అత్యంత ఖరీదైన రైలు పేరు 'మహారాజా ఎక్స్‌ప్రెస్' పేరుతో ఉంది. దాని అద్దె వేలల్లో కాదు, లక్షల రూపాయల్లో ఉంటుంది. రైలులో విలాసవంతమైన ప్రయాణం మీకు మహా రాజులా అనుభూతిని కలిగిస్తుంది.రైలు ప్రయాణంలో ప్రజలకు విలాసవంతమైన అనుభూతిని అందించడానికి 2010 సంవత్సరంలో మహారాజా ఎక్స్‌ప్రెస్ ప్రారంభించబడింది. ఈ రైలులో 23 కోచ్‌లు ఉన్నాయి. కానీ, 88 మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణించగలరు. దీన్ని బట్టి రైలులో ప్రయాణీకుల సౌకర్యం, శ్రేయస్సుపై ఎంత శ్రద్ధ చూపబడుతుందో మీరు ఊహించవచ్చు. రైలును ఒక రాజభవనంలా అలంకరించారు. రాజ శైలి కుర్చీలు, టేబుళ్లు, పడకలు, ఆహారం, కావాల్సిన అన్ని రకాల డ్రింక్స్ కోసం ఏర్పాట్లు ఉన్నాయి.మహారాజా ఎక్స్‌ప్రెస్ రైల్లంటే.. పట్టాలపై నడుస్తున్న రాయల్ హోటల్‌లా ఉంటుంది. దీనిలో ఆన్‌బోర్డ్ రెస్టారెంట్, డీలక్స్ క్యాబిన్, జూనియర్ సూట్, లాంజ్ బార్ వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో %ాజు% టీవీ, అంతర్జాతీయ కాలింగ్, ఇంటర్నెట్, ఎలక్ట్రానిక్ లాకర్, అల్మారా, వేడి, చల్లటి నీటితో కూడిన ప్రైవేట్ బాత్రూమ్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి.మహారాజా ఎక్స్‌ప్రెస్‌లో రెండు రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. వాటి పేరు మోర్ మహల్, రంగ్ మహల్. ఈ రెస్టారెంట్లలో రాయల్ ఫుడ్ నుండి ఇండియన్, ఫారిన్, కాంటినెంటల్, మేవారీ వరకు అన్ని రకాల ఆహార పదార్థాలు వడ్డిస్తారు. ఆహారాన్ని వడ్డించడానికి 24 క్యారెట్ల బంగారు పూత పూసిన పాత్రలను ఉపయోగిస్తారు.ఈ రైలులో ప్రెసిడెన్షియల్ సూట్, డీలక్స్, డీలక్స్ క్యాబిన్, జూనియర్ సూట్, సూట్ వంటి అనేక ఎంపికలు ఉన్నాయి. ఈ రైలులో బాత్రూమ్ నుండి షవర్ తో బెడ్ రూమ్, మినీ బార్, లైవ్ టీవీ మొదలైన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో లైవ్ టీవీ, ఎయిర్ కండిషనర్లు, బయటి దృశ్యాన్ని ఆస్వాదించడానికి పెద్ద కిటికీలు ఉన్నాయి.ఈ రైలు ఎనిమిది రోజుల్లో తాజ్ మహల్, ఖజురాహో దేవాలయాలు, రణతంబోర్, వారణాసిలోని స్నాన ఘాట్‌లతో సహా దేశంలోని అనేక ముఖ్యమైన ప్రదేశాలకు మిమ్మల్ని తీసుకెళుతుంది. ప్రస్తుతం ఈ రైలు దేశంలోని నాలుగు వేర్వేరు మార్గాల్లో నడుస్తుంది. మీకు నచ్చిన మార్గాన్ని మీరు ఎంచుకోవచ్చు. ఈ రైలును నిర్వహిస్తుంది.సహజంగానే, రాజులు, మహారాజుల వంటి సౌకర్యాలు కల్పిస్తే అద్దె కూడా ఎక్కువగా ఉంటుంది. రైలు రూట్, క్యాబిన్ తరగతిపై ఛార్జీ ఆధారపడి ఉంటుంది. ఢిల్లీ-ఆగ్రా-రణతంబోర్-జైపూర్ ఢిల్లీ మార్గంలో మహారాజా ఎక్స్‌ప్రెస్‌కు అత్యంత చౌకైన టికెట్ డబుల్ ఆక్యుపెన్సీ డీలక్స్ క్యాబిన్, దీనికి మీరు రూ. 4,13,210 చెల్లించాలి. ఇది కాకుండా, జూనియర్ సూట్ కోసం రూ. 4,39,400, సూట్ కోసం రూ. 6,74,310, ప్రెసిడెన్షియల్ సూట్ కోసం రూ. 11,44,980 చెల్లించాలి.అదేవిధంగా, ఢిల్లీ-జైపూర్-రణతంబోర్-ఫతేపూర్ సిక్రీ-ఆగ్రా-ఖజురహో-వారణాసి-ఢిల్లీ మార్గంలో, డీలక్స్ క్యాబిన్ ఛార్జీ రూ. 6,54,880, జూనియర్ సూట్ ఛార్జీ రూ. 8,39,930, సూట్ ఛార్జీ రూ. 12,24,410, ప్రెసిడెన్షియల్ సూట్ ఛార్జీ రూ. 21,03,210 వరకు ఉంది. వివిధ మార్గాల్లో ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. ఈ రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి, మీరు మహారాజా ఎక్స్‌ప్రెస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి.







## మరో 4 రోజుల్లో ఈసీఈ రాజీవ్ కుమార్ గుడ్‌బై..!

## కొత్త చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎవరో?




ప్రస్తుతం 25వ చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఉన్న రాజీవ్ కుమార్ పదవీ కాలం ఫిబ్రవరి 18తో ముగియనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త ఎన్నికల కమిషనర్ ఎవరు? అనే దానిపై ముమ్మర చర్చ సాగుతోంది. నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నియమించేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ వచ్చే వారం ప్రారంభంలో సమావేశం కానుంది..న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నియమించేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ వచ్చే వారం ప్రారంభంలో సమావేశం కానుంది. ఈ ప్యానెల్‌లో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నామినేట్ చేసిన కేంద్ర క్యాబినెట్ మంత్రి కూడా ఉన్నారు. ప్రస్తుతం 25వ చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఉన్న రాజీవ్ కుమార్ పదవీ కాలం ఫిబ్రవరి 18తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆదివారం లేదా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ సమావేశమై కొత్త సీఈసీని ఖరారు చేయనుంది. ఈ సమావేశంలో కమిటీ ఒకరి పేరును సిఫార్సు చేయనుంది. ఆ సిఫార్సు ఆధారంగా కమిటీ అధ్యక్షుడు తదుపరి %జజుజ%ని నియమిస్తారు.ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తర్వాత.. జ్ఞానేష్ కుమార్ అత్యంత సీనియర్ ఎన్నికల కమిషనర్. ఆయన పదవీకాలం జనవరి 26, 2029 వరకు ఉంది. అదే సీనియార్టీతో సుఖ్‌బీర్ సింగ్ సంధు అనే మరొక ఎన్నికల కమిషనర్ కూడా ఉన్నారు. గతంలో సీనియర్టీని బట్టి సీనియర్ ఎన్నికల కమిషనర్‌ను సీఈసీగా నియమించే ఆచారం ఉండేది. కానీ 2023లో %జజుజ, జుజ%ల నియామకాలకు సంబంధించి కొత్త చట్టం అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రధాని నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల సెలెక్షన్ కమిటీ ఐదుగురు కార్యదర్శి స్థాయి అధికారుల పేర్లను ప్యానెల్ పరిశీలన కోసం షార్ట్‌లిస్ట్ చేస్తుంది. ఈ కమిటీలో ప్రధానితోపాటు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురు సభ్యుల కమిటీ కొత్త సీఈసీ పేరును ఖరారు చేస్తారన్నమాట. సీఈసీ హోదాలో రాజీవ్ కుమార్ చివరగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్రపతి ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికలు కూడా రాజీవ్ కుమార్ నేతృత్వంలోనే జరిగాయి.కొత్త ఎన్నికల సంఘాన్ని నియమించడానికి కూడా అదే పద్ధతిని అనుసరిస్తారు. భారత ప్రభుత్వ కార్యదర్శి స్థాయికి సమానమైన పదవిని కలిగి ఉన్న వ్యక్తులను నియమిస్తారు. ఇక కొత్త చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నేతృత్వంలో ఈ ఏడాది చివరన బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.

## కేవలం 2 గంటల్లోనే హైదరాబాద్ టూ బెంగళూరు! దూసుకొస్తున్న హైస్పీడ్ రైలు



హైదారబాద్ టూ బెంగళూరు, హైదరాబాద్ టూ చెన్నై మధ్య ప్రయాణించేందుకు రెండు గంటలే అంటే షాక్ అయ్యారా? విమానంలో అయి ఉంటుందిలే అనుకుంటున్నారా? అలా ఏం కాదు.. ట్రైన్ లోనే కేవలం రెండు గంటల్లోనే హైదరాబాద్ టూ బెంగళూరు, హైదరాబాద్ టూ చెన్నైకి ప్రయాణించే రోజులు వచ్చేస్తున్నాయి. అది ఎలాగో ఇప్పుడు చూద్దాం..%హైదరాబాద్, బెంగళూరు రెండు కూడా ఐటీ సిటీలే. ఇక్కడి నుంచి అక్కడికి, అక్కడి నుంచి ఇక్కడికి తరచుగా రాకపోకలు సాగించే వారి సంఖ్య భారీగా ఉంటోంది. ఈ రెండు మహానగరాల మధ్య రాకపోకలు సాగించేవారు ఎక్కువగా రైలు, లేదా విమానం ద్వారా ప్రయాణి సాగిస్తూ ఉంటారు. విమానంలో అయితే రెండు గంటల ప్రయాణం. కానీ, రైలులో మాత్రం తక్కువలో తక్కువ ఓ 12 గంటల సమయం పడుతోంది. దీంతో చాలా మంది తమకు సమయం వృథా అవుతుందని బాధపడుతుంటారు. ఎందుకంటే.. ఈ రెండు నగరాల్లో ఉంటే వ్యాపార వేత్తలు, పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసే వారంతా టైమ్‌ను డబ్బుతో కొలుస్తుంటారు. అంటే టైమ్ వేస్ట్ అవుతే డబ్బు నష్టపోయినట్లు భావిస్తారు. ఇలా టైమ్‌కు ఎంతో ఇంపార్టెన్స్ ఇచ్చే వారికి ఇపై సమయం వృథా అవుతోంది అని బాధపడాల్సిన పని ఉండదు. ఎందుకంటే.. త్వరలోనే హైస్పీడ్ రైలు ప్రారంభించేందుకు ఇండియన్ రైల్వేస్ సిద్ధమవుతోంది.ఇప్పటికే ముంబై %-% అహ్మదాబాద్ హైస్పీడ్ కారిడార్ అందుబాటులోకి వచ్చింది. ఈ నమూనాతోనే హైదరాబాద్ టూ బెంగళూరు, హైదరాబాద్ టూ చెన్నై హైస్పీడ్ ట్రైన్ కారిడార్లకు ఎఫ్‌ఎల్‌ఎస్ (ఫైనల్ లొకేషన్ సర్వే)కు రైల్వే అధికారులు టెండర్లు ఆహ్వానించారు. హైదరాబాద్ %-% చెన్నై హైస్పీడ్ కారిడార్ పొడవు 705 కిలో మీటర్లుగా ప్రతిపాదించగా, హైదరాబాద్ %-% బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ పొడవు 626 కిలో మీటర్లుగా ప్రతిపాదించారు. ఈ హైస్పీడ్ రైలు గంటకు సుమారు 320కిలో మీటర్ల వేగంతో పరుగులు పెట్టనుంది. ఫైనల్ లొకేషన్ సర్వే కు టెండర్లను రైల్వే బోర్డు ఆమోదిస్తే రాబోయే 8 ఏళ్లలో హైదరాబాద్ టూ చెన్నై, హైదరాబాద్ టూ బెంగళూరుకు హైస్పీడ్ రైళ్లు పరుగులు పెట్టనుంది.

హైస్పీడ్ రైళ్లకోసం ప్రత్యేక ట్రాక్ లను ఏర్పాటు చేయాల్సి ఉన్నందున మొదటి దశలో ఎఫ్‌ఎల్‌ఎస్ సర్వే చేసేందుకు టెండర్లను ఆహ్వానించారు. ఈ సర్వేను కేంద్ర రైల్వే బోర్డుకు పంపిస్తారు. దీన్ని బోర్డు ఆమోదిస్తే భౌగోళికమైన మ్యాపింగ్, భూమి స్వభావంపై పరీక్షలు నిర్వహిస్తారు. తరువాత బ్రిడ్జింగ్, టెన్నెలింగ్, బిల్డింగ్స్, ఇతర నిర్మాణాలతో సహా వివణాత్మక అంచనాలతో టెండర్లు పిలుస్తారు. అంత అనుకున్నట్లు జరిగితే అతి తక్కువ కాలంలోనే హైస్పీడ్ ట్రైన్లలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రజలు ప్రయాణించవచ్చు. అలాగే వ్యాపార, ఇతర వ్యవహారల నిమిత్తం తరచూ ఈ నగరాల మధ్య ప్రయాణాలు సాగించే వారు కేవలం రెండు గంటల్లోనే రైలులో చేరుకోవచ్చు. విమాన ఛార్జీలతో పోలిస్తే.. ఈ హైస్పీడ్ టిక్కెట్ ధర కాస్త తక్కువగానే ఉండే అవకాశం కూడా ఉంది.

## తలపతి విజయ్‌కి భద్రత పెంచిన కేంద్ర ప్రభుత్వం!




గతేడాది పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన తలపతి విజయ్.. ఇటీవలె జనంలోకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాటం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆయనకు కేంద్ర ప్రభుత్వం వై కేటగిరీ భద్రత కల్పించింది. తమిళనాడులో ఈ కేటగిరీ భద్రత కేవలం ఆయనకు మాత్రమే కల్పించడం విశేషం. దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

తలపతి విజయ్‌కి భద్రత పెంచిన కేంద్ర ప్రభుత్వం!

తమిళ స్టార్ నటుడు, ఇటీవలె రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తలపతి విజయ్‌కి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక భద్రత కల్పిస్తూ ఆదేశలు జారీ చేసింది. విజయ్‌కి వై కేటగిరీ సెక్యూరిటీని కేటాయించింది. ఈ వై కేటగిరీ సెక్యూరిటీలో మొత్తం 8 మంది ఉండనున్నారు. గతేడాది తమిళగ వెంట్రీ కళగం పేరుతో రాజకీయ పార్టీ పెట్టిన విజయ్.. ఇటీవలె జనంలోకి రావడం మొదలుపెట్టారు. దీంతో విజయ్‌కి భద్రత కల్పించింది కేంద్ర ప్రభుత్వం. తమిళనాడులో వై కేటగిరీ సెక్యూరిటీ కేవలం విజయ్‌కి మాత్రమే ఉండటం గమనార్హం. అయితే ఈ వై కేటగిరీ సెక్యూరిటీలో ఒకరిద్దరు ఎన్‌ఎస్‌జీ (నేషనల్ సెక్యూరిటీ గార్డ్) కమాండోస్ ఉంటారు. మిగతా వాళ్లు పోలీస్ అధికారులు ఉంటారు. ఈ సెక్యూరిటీ సాధారణంగా ప్రాణహాని ఉన్న ప్రముఖ వ్యక్తులకు కల్పిస్తారు.కేంద్రం కల్పించే ప్రత్యేక భద్రతలో మొత్తం నాలుగు రకాలు ఉంటాయి. అవి ఎక్స్, వై, జెడ్, జెడ్ ప్లస్ గా విభజిస్తారు. వ్యక్తుల హోదా, వారికి ఉండే థ్రెట్స్ ఆధారంగా ఈ నాలుగు రకాల సెక్యూరిటీలో ఒకదాన్ని కేటాయిస్తారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చు పెడుతుంది. కాగా, ఈ నాలుగు కేటగిరీల్లో ఎక్స్ కేటగిరీ బేసిక్ లెవల్. ఇందులో ఇద్దరు సాయుధ సివిల్ పోలీసులు ఉంటారు. 8 గంటల డ్యూటీ రూల్‌తో మొత్తం ఆరుగురు షిఫ్టుల వారిగా సెక్యూరిటీ ఇస్తారు. ఇక వై గురించి ఆల్రెడీ పైన చెప్పుకున్నాం. వై తర్వాత జెడ్ కేటగిరీ వస్తుంది. ఇందులో మొత్తం 22 మంది ఉంటారు. వీరిలో 4 నుంచి 5 మంది ఎన్‌ఎస్‌జీ కంమాడోలు ఉంటారు. మిగతా వాళ్లు పోలీసు అధికారులు.ఈ జెడ్ కేటగిరీలో ఎస్కార్ట్ వాహనం కూడా కల్పిస్తారు. ఇక నాలుగు కేటగిరీల్లో హై లెవల్.. జెడ్ ప్లస్ కేటగిరీ. ఇందులో పటిష్టమైన భద్రత ఉంటుంది. మొత్తం 55 మంది ఉంటారు. ఈ 55 మందిలో 10 ఎన్‌ఎస్‌జీ కంమాడోలు ఉంటారు. ఈ జెడ్ ప్లస్ కేటగిరీని ప్రభుత్వంలో ఉన్నత హోదాలో ఉన్న వారికి లేదా ఉగ్రవాదులు, సంఘవిద్రోహక శక్తుల నుంచి తీవ్ర ప్రాణహాని ఉన్న వారికి మాత్రమే కల్పిస్తారు. ఈ జెడ్ ప్లస్ సెక్యూరిటీకి కొన్ని సందర్భాల్లో ఎస్పీజీ(స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్) కూడా మద్దతు ఇస్తుంది. సాధారణంగా ప్రధాన మంత్రికి ఈ ఎస్పీజీ సెక్యూరిటీ కల్పిస్తారు.

# నవల స్ఫూర్తితో నిర్మించిన భవనం ఇది..
# ఏకంగా 900 మొక్కలతో అడవినే సృష్టించాడు





ఇటలీ: ఇటలీలోని మిలాన్ నగరంలో 'బాస్కో వర్టికల్' టవర్లు ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్. ఇక్కడ దాదాపు 80, 112 మీటర్ల ఎత్తులో రెండు టవర్లు ఉంటాయి. ఈ టవరల్లో ప్రతి అంతస్తులో అడవిని తలపించేలా చెట్లు, మొక్కలు దర్శనమిస్తాయి. అందుకే..ఇటలీలోని మిలాన్ నగరంలో 'బాస్కో వర్టికల్' టవర్లు ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్. ఇక్కడ దాదాపు 80, 112 మీటర్ల ఎత్తులో రెండు టవర్లు ఉంటాయి. ఈ టవరల్లో ప్రతి అంతస్తులో అడవిని తలపించేలా చెట్లు, మొక్కలు దర్శనమిస్తాయి. అందుకే ఈ టవర్స్‌కు 'వర్టికల్ ఫారెస్ట్' అని పిలుస్తుంటారు. కృత్రిమంగా అపార్ట్‌మెంట్లలో ఏర్పాటు చేసిన అడవి ఇది.

ఇటలీలోని మిలాన్ నగరంలో 'బాస్కో వర్టికల్' టవర్లు ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్. ఇక్కడ దాదాపు 80, 112 మీటర్ల ఎత్తులో రెండు టవర్లు ఉంటాయి. ఈ టవరల్లో ప్రతి అంతస్తులో అడవిని తలపించేలా చెట్లు, మొక్కలు దర్శనమిస్తాయి. అందుకే ఈ టవర్స్‌కు 'వర్టికల్ ఫారెస్ట్' అని పిలుస్తుంటారు. కృత్రిమంగా అపార్ట్‌మెంట్లలో ఏర్పాటు చేసిన అడవి ఇది.బోరి స్టూడియో అనే కంపెనీ 'బాస్కో వర్టికల్' టవర్లను డిజైన్ చేసింది. వీటి నిర్మాణానికి ఉద్యానవన నిపుణులు, వృక్ష శాస్త్రజ్ఞుల సాయం తీసుకున్నారు. అందుకు ప్రత్యేక కారణం లేకపోలేదు. కేవలం మనుషులకే కాకుండా పక్షులకు కూడా ఆవాసంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ టవర్లను రూపొందిచారు. 2010లో ప్రారంభమైన వీటి నిర్మాణ పనులు 2014 పూర్తయ్యాయి. బోరి స్టూడియో అనే కంపెనీ 'బాస్కో వర్టికల్' టవర్లను డిజైన్ చేసింది. వీటి నిర్మాణానికి ఉద్యానవన నిపుణులు, వృక్ష శాస్త్రజ్ఞుల సాయం తీసుకున్నారు. అందుకు ప్రత్యేక కారణం లేకపోలేదు. కేవలం మనుషులకే కాకుండా పక్షులకు కూడా ఆవాసంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ టవర్లను రూపొందిచారు. 2010లో ప్రారంభమైన వీటి నిర్మాణ పనులు 2014 పూర్తయ్యాయి.ఇటాలో కాల్వినో అనే రచయిత 1957లో 'ద బారన్ ఇన్ ద ట్రీస్' అనే నవల రాశాడు. ఈ నవల ఆధారంగా ఆర్కిటెక్ట్ స్టెఫానో బోరి 'బాస్కో వర్టికల్' టవర్లను రూపొందిచినట్లు తెలిపాడు. ద బారన్ ఇన్ ద ట్రీస్ నవలలో హీరో నేలపై కాకుండా చెట్లపై నివాసం ఉండాలనుకుంటాడు. 'బాస్కో వర్టికల్' రెండు టవర్లలో దాదాపు 900 చెట్లున్నాయి. ఒక టవర్‌లో 550, మరో టవర్‌లో 350 మొక్కలు నాటారు. వీటితోపాటు 15 వేల గ్రౌండ్ కవరింగ్, 5 వేల పొద రకాల మొక్కలు నాటారు.

ఇటాలో కాల్వినో అనే రచయిత 1957లో 'ద బారన్ ఇన్ ద ట్రీస్' అనే నవల రాశాడు. ఈ నవల ఆధారంగా ఆర్కిటెక్ట్ స్టెఫానో బోరి 'బాస్కో వర్టికల్' టవర్లను రూపొందిచినట్లు తెలిపాడు. ద బారన్ ఇన్ ద ట్రీస్ నవలలో హీరో నేలపై కాకుండా చెట్లపై నివాసం ఉండాలనుకుంటాడు. 'బాస్కో వర్టికల్' రెండు టవర్లలో దాదాపు 900 చెట్లున్నాయి. ఒక టవర్‌లో 550, మరో టవర్‌లో 350 మొక్కలు నాటారు. వీటితోపాటు 15 వేల గ్రౌండ్ కవరింగ్, 5 వేల పొద రకాల మొక్కలు నాటారు.


దాదాపు 30వేల చదరపు మీటర్ల అటవీ ప్రాంతంలో ఉండాల్సిన వృక్షాలను కేవలొం 3 వేల చదరపు మీటర్ల నగరంలో ఏర్పాటు చేయడం మరో విశేషం. చుట్టూ మొక్కలు ఉండటం వల్ల వేసవిలోనూ 'బాస్కో వర్టికల్' గదులు చల్లగా ఉంటాయి. ఎటు చూసినా పచ్చదనమే కన్పించడం వల్ల ఆహ్లాదకరంగా ఉండటంతోపాటు ఏసీల వాడకం కూడా తగ్గిందని స్థానికులు అంటున్నారు.

దాదాపు 30వేల చదరపు మీటర్ల అటవీ ప్రాంతంలో ఉండాల్సిన వృక్షాలను కేవలొం 3 వేల చదరపు మీటర్ల నగరంలో ఏర్పాటు చేయడం మరో విశేషం. చుట్టూ మొక్కలు ఉండటం వల్ల వేసవిలోనూ 'బాస్కో వర్టికల్' గదులు చల్లగా ఉంటాయి. ఎటు చూసినా పచ్చదనమే కన్పించడం వల్ల ఆహ్లాదకరంగా ఉండటంతోపాటు ఏసీల వాడకం కూడా తగ్గిందని స్థానికులు అంటున్నారు.

ఇక 'బాస్కో వర్టికల్' ప్రాజెక్టుకు రెండేళ్లకోసారి ప్రధానం చేసే 'ఇంటర్నేషనల్ హై రైజ్ అవార్డు' 2014లో వచ్చింది. 2015లో బెస్ట్ టాల్ బిల్డింగ్ వరల్డ్ వైడ్‌గా బాస్కో వర్టికల్ గుర్తింపు పొందింది. కొలంబియా రాజధాని బొగొటాలోని ఎడిఫిసియో శాంటాలాయా, చైనా దేశం చెంగ్డూలోని క్యూయి సిటీ ఫారెస్ట్ గార్డెన్ దీని స్ఫూర్తిగా నిర్మించినవే. ప్రస్తుతం 'బాస్కో వర్టికల్' టవర్స్‌లో దాదాపు 1600 రకాల పక్షులు, సీతాకోక చిలుకలకు నిలయంగా మారింది.

ఇక 'బాస్కో వర్టికల్' ప్రాజెక్టుకు రెండేళ్లకోసారి ప్రధానం చేసే 'ఇంటర్నేషనల్ హై రైజ్ అవార్డు' 2014లో వచ్చింది. 2015లో బెస్ట్ టాల్ బిల్డింగ్ వరల్డ్ వైడ్‌గా బాస్కో వర్టికల్ గుర్తింపు పొందింది. కొలంబియా రాజధాని బొగొటాలోని ఎడిఫిసియో శాంటాలాయా, చైనా దేశం చెంగ్డూలోని క్యూయి సిటీ ఫారెస్ట్ గార్డెన్ దీని స్ఫూర్తిగా నిర్మించినవే. ప్రస్తుతం 'బాస్కో వర్టికల్' టవర్స్‌లో దాదాపు 1600 రకాల పక్షులు, సీతాకోక చిలుకలకు నిలయంగా మారింది.

# అదో అందమైన ద్వీపం.. మనిషి
# వెళితే మాత్రం మరణమే..! కారణం ఏంటంటే..



పసిఫిక్: ప్రపంచంలోని అనేక ద్వీపాల గురించి తెలిసే ఉంటుంది. ద్వీపాల ఒడ్డున అందమైన నీలి సముద్రం, చుట్టూ పచ్చని పర్వతాలు, నీటి ముందు తెల్లటి ఇసుకతో ప్రజలు సూర్యరశ్మిని ఆనందిస్తారు. అటువంటి ద్వీపాన్ని సందర్శించిన ప్రతి వ్యక్తికి శాంతి, మానసిక ప్రశాంత రెండూ లభిస్తాయి. కానీ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న ఒక ద్వీపం విషయంలో మాత్రం ఇది పూర్తి విరుద్ధంగా ఉంటుంది. ఇక్కడకు వెళ్లిన వ్యక్తి శాంతికి బదులుగా మరణాన్ని చూస్తాడు.

ప్రపంచంలోని అనేక ద్వీపాల గురించి తెలిసే ఉంటుంది. ద్వీపాల ఒడ్డున అందమైన నీలి సముద్రం, చుట్టూ పచ్చని పర్వతాలు, నీటి ముందు తెల్లటి ఇసుకతో ప్రజలు సూర్యరశ్మిని ఆనందిస్తారు. అటువంటి ద్వీపాన్ని సందర్శించిన ప్రతి వ్యక్తికి శాంతి, మానసిక ప్రశాంత రెండూ లభిస్తాయి. కానీ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న ఒక ద్వీపం విషయంలో మాత్రం ఇది పూర్తి విరుద్ధంగా ఉంటుంది. ఇక్కడకు వెళ్లిన వ్యక్తి శాంతికి బదులుగా మరణాన్ని చూస్తాడు. అవును, పసిఫిక్ మహాసముద్రంలోని బికిని అటోల్ అనే కోరల్ ద్వీపంలో మనిషి అన్న మాట లేదు. ఎందుకంటే దీనిని ప్రపంచంలోని న్యూక్లియర్ కలుషిత ద్వీపం అంటారు. ఈ ద్వీపానికి వెళ్ళే ప్రతి వ్యక్తి నేరుగా మరణానికి దగ్గరవుతాడు. అలా ఎందుకు అవుతుంది. ఈ ద్వీపం గురించి కొన్ని ఆసక్తికరమైన సమాచారాన్ని ఇక్కడ తెలుసుకుందాం..

మీరు కూడా ఆలోచిస్తూ ఉండాలి.. ఇలా ఎందుకు జరుగుతుందని.. లేదంటే.. దాని వెనుక కారణం ఏమిటి..? అని, అమెరికా ఈ స్థలాన్ని అణు బాంబు పరీక్షా స్థలంగా ఉపయోగించింది. జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిలపై అణు బాంబులు పడడంతో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసింది. అయితే, దీని తర్వాత కూడా అమెరికా మరెన్నో అణ్వాయుధ పరీక్షలను కొనసాగించింది.. బికినీ అటోల్ మార్షల్ దీవుల నుండి ప్రసిద్ధి చెందిన ఈ ప్రదేశం కూడా అదే చివరి వరుసలో ఉంది. రెండు చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ ప్రాంతం నేడు పూర్తి ఎడారిగా మారిపోయింది.

ఈ ద్వీపం జనాభా అంతకుముందు చాలా తక్కువగా ఉండేది. ఇక్కడ 167 మంది మాత్రమే నివసించేవారు. రానున్న రోజుల్లో యుద్ధాన్ని ఆపాలంటే ఇక్కడ జరిగే పరీక్ష చాలా ముఖ్యమని ఆ దీవిలో నివసిస్తున్న ప్రజలను అమెరికా సైన్యం మరో చోటికి పంపింది. మొదట్లో ఇక్కడి నుంచి వెళ్లేందుకు ప్రజలు నిరాకరించారు. ఎట్టకేలకు అందరినీ ఒప్పించి ఇక్కడ్నుంచి తరలించినట్టుగా తెలిసింది. ఆ తరువాత అమెరికా ఈ ద్వీపంలో 1946 నుండి 1958 వరకు మొత్తం 23 అణు పరీక్షలను నిర్వహించింది. వాటిలో 20 హైడ్రోజన్ బాంబులు.

బరువు తగ్గాలంటే ఈ పిండి చపాతీ తినండి.. గోధుమలు కాదు!

పరీక్షలో ఒక బాంబు అత్యంత ప్రమాదకరమైనది. ఇది నాగసాకిని నాశనం చేసిన బాంబు కంటే వెయ్యి రెట్లు శక్తివంతమైనది. 2017లో అటోల్ ద్వీపాన్ని సందర్శించిన ఒక ప్రొఫెసర్ బాంబు పేలుడు కారణంగా ఏర్పడిన శిధిలాలు ఆకాశంలోకి 65 కి.మీ కంటే ఎక్కువ దూరం వెళ్లి ఉంటాయని అంచనా వేశారు. 1960లలో, అటామిక్ ఎనర్జీ కమిషన్ ఈ ద్వీపాన్ని నివాసయోగ్యమైనదిగా ప్రకటించింది. ఇక్కడ నివసించేందుకు ప్రజలను అనుమతించింది. అయితే ఈ నిర్ణయం అతడి ప్రాణాలను బలిగొన్నది.

ఈ నిర్ణయం తర్వాత పదేళ్ల కాలంలో తిరిగి వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఎందుకంటే ఇక్కడ నివసించడానికి వచ్చిన ప్రజల శరీరంలో సీసియం -137 స్థాయి 75 శాతం పెరిగిందని అధ్యయనం చూపించింది. సరళంగా చెప్పాలంటే, అతని శరీరంలో రేడియేషన్ పరిమాణం చాలా పెరిగింది. సీసియం కారణంగా, శరీరంలో వివిధ రకాల వ్యాధులు సంభవించడం ప్రారంభించాయి. ఇది మానవుని మరణానికి కూడా దారితీస్తుంది. నేటికీ అక్కడికి వెళ్లడం సరికాదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 2010లో అణుబాంబు సంఘటన, తీవ్రతను చూపించడానికి ఈ ప్రదేశం ప్రపంచ వారసత్వ ప్రదేశంగా నిలిచి ఉంది.

# ట్విట్టర్‌కు పోటీగా థ్రెడ్స్ యాప్.. స్పందించిన ఎలాన్ మస్క్

**అమెరికా:** స్మార్ట్‌ఫోన్ వాడేవారిలో మైక్రోబ్లాగింగ్ యాప్ ట్విట్టర్ గురించి తెలియని వారుండరు. ఎంతో కాలంగా అత్యంత ప్రజాధారణ పొంది సేవలు అందిస్తోంది ఈ యాప్. అయితే ఇప్పుడు ఈ ట్విట్టర్‌కు పోటీగా మరో సోషల్ మీడియా సంస్థ మెటా ఓ కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. థ్రెడ్స్ అనే పేరుతో తీసుకొచ్చిన ఈ యాప్ గురువారం నుంచి కస్టమర్లకు అందుబాటులోకి వచ్చేసింది.స్మార్ట్‌ఫోన్ వాడేవారిలో మైక్రోబ్లాగింగ్ యాప్ ట్విట్టర్ గురించి తెలియని వారుండరు. ఎంతో కాలంగా అత్యంత ప్రజాధారణ పొంది సేవలు అందిస్తోంది ఈ యాప్. అయితే ఇప్పుడు ఈ ట్విట్టర్‌కు పోటీగా మరో సోషల్ మీడియా సంస్థ మెటా ఓ కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. థ్రెడ్స్ అనే పేరుతో తీసుకొచ్చిన ఈ యాప్ గురువారం నుంచి కస్టమర్లకు అందుబాటులోకి వచ్చేసింది. ట్విట్టర్‌కు పోటీగా వచ్చిన ఈ థ్రెడ్స్ యాప్ పై నెటిజన్లు తమ విభిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఓ నెటీజన్ ఇందుకు సంబంధించి ఓ నెటీజన్ వ్యంగంగా ట్వీట్ చేశాడు. థ్రెడ్స్ యాప్‌ను మెటా సంస్థ కేవలం కీబోర్డులోని %జతీశ్రీ,జ,ఎ% లతో అందుబాటులోకి తెచ్చిందని ట్వీట్ చేశాడు. అంటే కాపీ, పేస్ట్ చేసి ఈ యాప్ తీసుకొచ్చారని ఈ ట్వీలోని సారాంశం.

అయితే ఈ ట్వీట్‌పై ఎలాన్ మస్క్ స్పందించారు. నవ్వుతున్న ఎమోజీనికి పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరలవుతోంది. ఇదిలా ఉండగా థ్రెడ్స్ యాప్‌ను ప్రారంభించిన మొదటి రెండు గంటల్లోనే దాదాపు 20 లక్షల మంది ఈ అకౌంట్లను తెరిచారు. ఆ తర్వాత తొలి నాలుగు గంటలకు ఈ సంఖ్య సుమారు 50 లక్షల వరకు పెరిగింది. ఈ విషయాన్ని మెటా సీఈవో మార్క్ జూకర్ బర్గ్ తెలిపారు. అయితే ఈ యాప్‌ను ఇన్‌స్టాగ్రామ్ ఖాతా వినియోగించి లాగిన్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లో వర్డ్స్, లింక్స్, ఫోటోలు, ఐదు నిమిషాల నిడివి ఉన్న వీడియోలు కూడా పోస్టు చేయవచ్చు.




## భారత అంతరిక్ష రంగం పై అమెరికా మీడియా సంచలన వ్యాఖ్యలు!



**అమెరికా:** అంతరిక్ష రంగంలో భారత్ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ఈ రంగంలో అగ్ర దేశాలైన అమెరికా రష్యా ఫ్రాన్స్ చైనాలకు ధీటుగా భారత్ సంచలన విజయాలు నమోదు చేస్తోంది. ఇప్పటికే అంగారకుడిపై విజయవంతంగా భారత్ అతి తక్కువ ఖర్చుతో మంగళయాన్ ను ప్రయోగించింది. అలాగే చంద్రుడిపై నీటి జాడలు ఉన్నాయని కనిపెట్టింది. రానున్న రోజుల్లో అంతరిక్షంలోని చంద్ర మండలంపైకి మానవ సహిత అంతరిక్ష యాత్రలకు భారత్ సిద్ధమవుతోంది. ఇందుకు గగన్ యాన్ తదితర ప్రయోగాలను చేపట్టనుంది.ఈ నేపథ్యంలో భారత అంతరిక్ష కార్యక్రమాలపై అమెరికాకు చెందిన 'ది న్యూయార్క్ టైమ్స్'(ఎన్వైటీ) ప్రశంసల వర్షం కురిపించింది. భారత్ లో ఓ విస్ఫోటంలా సాంకేతికాభివృద్ధి నవోన్వేషణలు జరుగుతున్నాయని ప్రశంసించింది.

అంతరిక్ష రంగంలో భారత్ స్టార్టప్స్ విశేషంగా రాణిస్తున్నాయని న్యూయార్ టైమ్స్ తన కథనంలో వెల్లడించింది. అంతరిక్ష రంగంలో సాంకేతికాభివృద్ధికి స్టార్టప్స్ విశేష కృషి చేస్తున్నాయని మెచ్చుకుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే చైనాకు భారత్ ప్రధాన పోటీదారు కాగలదని కొనియాడింది.'ప్రపంచ అంతరిక్ష వ్యాపారంలో ఆశ్చర్యపరిచే పోటీదారు' అనే శీర్షికతో న్యూయార్క్ టైమ్స్ ఈ ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురించింది. 1963లో తొలి రాకెట్ ప్రయోగం నాటి దశ నుంచి ఈ రంగంలో నిదానంగా అడుగుపెట్టిన భారత్ నేడు ప్రపంచంలోనే అత్యాధునిక సాంకేతికతలు గల దేశంగా ఆవిర్భవించిందని న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది.కరోనా ప్రారంభ సమయానికి భారత దేశంలో అంతరిక్ష సాంకేతికతలపై పనిచేసే అంకుర సంస్థలు 5 మాత్రమే ఉన్నాయని తెలిపింది. ప్రస్తుతం ఈ రంగంలో కనీసం 140 స్టార్టప్లు పనిచేస్తున్నాయని వివరించింది. అంతరిక్ష రంగంలోని వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవడానికి భారత్ శరవేగంగా ఎదుగుతోందని న్యూయార్క్ టైమ్స్ ప్రశంసలు కురిపించింది.భారత్ లో యువ ఇంజినీర్లు సాంకేతిక నిపుణుల లభ్యత తదితరాలను వివరించింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)కు అవసరమైన పరికరాలు ఉపకరణాల తయారీ కోసం బెంగళూరు హైదరాబాద్ పుణే తదితర నగరాల్లో 400కు పైగా ప్రైవేటు కంపెనీలు ఆవిర్భవించాయని గుర్తు చేసింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న మరికొన్ని అంకుర సంస్థల కొత్త ఆవిష్కరణలనూ న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించింది.ఉమ్మడి శత్రువైన చైనాను అత్యంత సమర్థంగా ఎదుర్కోవడానికి భారత్ అమెరికా దేశాలకు అంతరిక్ష రంగం సరైన వేదిక అని న్యూయార్క్ టైమ్స్ అభిప్రాయపడింది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన ఇందుకు నిదర్శనమని పేర్కొంది. ఒక సాంకేతిక శక్తిగా ప్రముఖ స్థానానికి భారత్ ఎలా చేరుకుంటుందో వివరిస్తూ...గత నెలలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా వివరించారని వెల్లడించింది.ఈ సందర్భంగా హైదరాబాద్ కేంద్రంగా అంతరిక్ష రంగంలో కృషి చేస్తున్న స్కైరూట్ ఏరోస్పేస్ ధ్రువ స్పేస్లను న్యూయార్క్ టైమ్స్ ప్రత్యేకంగా ప్రస్తావించింది. చౌకగా ఉపగ్రహ వాహకనౌకల సేవలు అందించేందుకు ఆ సంస్థలు ప్రయోగాలు నూతన సాంకేతికతలను అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించింది

## వామ్మో ఆ దేశంలో ఒక్కరోజే 1600 భూకంపాలు.. అగ్నిపర్వతం విస్ఫోటనం జరుగుతుందని హెచ్చరిక



ఐస్‌లాండ్: యూరప్‌లోని ఐస్‌లాండ్‌లో వరసగా భూకంపాలు సంభవించడంతో స్థానికులను వణికిపోయారు. రాజధాని రేక్‌జావిక్ చుట్టుపక్కల ప్రాంతాల్లో బుధవారం ఒక్క రోజే ఏకంగా 1600 సార్లు భూమి కంపించడం ఆందోళన రేపింది. భూమి కంపించిన విషయాన్ని ఐస్‌లాండ్ వాతావరణ కార్యాలయం అధికారికంగా తెలియజేసింది.

యూరప్‌లోని ఐస్‌లాండ్‌లో వరసగా భూకంపాలు సంభవించడంతో స్థానికులను వణికిపోయారు. రాజధాని రేక్‌జావిక్ చుట్టుపక్కల ప్రాంతాల్లో బుధవారం ఒక్క రోజే ఏకంగా 1600 సార్లు భూమి కంపించడం ఆందోళన రేపింది. భూమి కంపించిన విషయాన్ని ఐస్‌లాండ్ వాతావరణ కార్యాలయం అధికారికంగా తెలియజేసింది. ఈ ఇన్నిసార్లు భూమి కంపించడంతో అగ్నిపర్వతం విస్ఫోటనం జరిగే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది. స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం అగ్నిపర్వత వ్యవస్థపై ఉన్న మౌంట్ ఫాగ్రాడల్స్‌ఫాల్జ్ కింద భూ ప్రకంపనలు మొదలైనట్లు ఆ దేశ వాతావరణ కేంద్రం తెలిపింది.మొత్తం భూమి 1600 సార్లు కంపించిందని.. అందులో నాలుగు ప్రకంపనలు రిక్టర్ స్కేల్‌పై నాలుగు కన్న ఎక్కువ తీవ్రతతో సంభవించినట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా ఐస్‌లాండ్‌లోని రేక్‌జాకెన్ ద్వీపకల్పంలో గత రెండు సంవత్సరాలలో రెండు విస్ఫోటనాలు సంభవించినట్లు తెలిపింది. యూరప్‌లో మొత్తంగా చూసుకుంటే ఐస్‌లాండ్ దేశంలో చురుకైన అగ్నిపర్వతం ఉంది. ఉత్తర అట్లాంటిక్ ద్వీపం ఆర్కిటక్ సర్కిల్‌కు సరిహద్దుల్లో ఇది ఉంది. ఇక్కడ 2021.2022లో జరిగిన అగ్నిపర్వతం విస్ఫోటనాల్లో లావా బయటకు రావడంతో అది ఫాగ్రాడల్స్‌ఫ్జాల్ పర్వతం వరకు వ్యాపించింది. దీన్ని చూసేందుకు ఆ సమయంలో వేలాది మంది టూరిస్టులు కూడా ఆ ప్రాంతానికి వచ్చేవారు.

## రష్యాలోనే ప్రిగోజిన్: బెలారస్ అధ్యక్షుడు





కీవ్: వాగ్నర్ దళం చీఫ్ ప్రిగోజిన్ .. ప్రస్తుతం రష్యాలోనే ఉన్నట్లు బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో ప్రకటించారు. ఇటీవల పుతిన్‌కు వ్యతిరేకంగా ప్రిగోజిన్ దళం సైనిక తిరుగుబాటు చేపట్టిన విషయం తెలిసిందే. కానీ పుతిన్ వార్నింగ్‌తో ప్రిగోజిన్ వెనక్కి తగ్గాడు.

రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు వ్యతిరేకంగా వాగ్నర్ ప్రైవేటు దళం ఇటీవల సైనిక తిరుగుబాటుకు దిగిన విషయం తెలిసిందే. అయితే ఆ దళానికి చెందిన అధినేత యెవ్‌జెనీ ప్రిగోజిన్ ప్రస్తుతం రష్యాలో ఉన్నట్లు బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో (%ౌా తీ వ ం అ ు వ ఆ్ాబన్ఘింష్ప్రవఅనెశీ%) ప్రకటించారు. సైనిక తిరుగుబాటు చేపట్టిన రెండుమూడు రోజుల్లోనే ప్రిగోజిన్ వెనక్కి తగ్గారు. అయితే అప్పటి నుంచి ఆయన ఎక్కడికి వెళ్లారో మిస్టరీగా మిగిలిపోయింది. దేశద్రోహం కేసులు ఎత్తివేయనున్నట్లు రష్యా ప్రకటించడంతో ప్రిగోజిన్ బెలారస్‌కు వెళ్లినట్లు భావించారు. కానీ గురువారం బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో ఓ ప్రకటన చేశారు. రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోనే ప్రిగోజిన్ ఉన్నట్లు లుకషెంకో తెలిపారు. అయితే ప్రిగోజిన్ గురించి తామేమీ ఆలోచించడం లేదని రష్యా అధ్యక్ష భవనం క్రిమ్లిన్ పేర్కొన్నది.

# హెపటైటిస్‌ను అరికడదాం

# కాలేయాన్ని కాపాడుకుందాం!

ఆల్కహాల్ అతిగా తాగేవాళ్లకే కాదు.. దాని జోలికి వెళ్లని వాళ్ల కాలేయం కూడా దెబ్బతింటున్నది.. కారణం.. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు. హెపటైటిస్ వ్యాధి, అది వచ్చే విధానం పట్ల అవగాహన లేకపోవడమే ఇందుకు కారణం. 2030 కల్లా హెపటైటిస్‌ని నిర్మూలించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. దాదాపు పెద్ద దేశాలన్నీ ఇందుకోసం ప్రయత్నిస్తున్నాయి. మనదేశం కూడా నేషనల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్‌ని 2018లో మొదలుపెట్టింది. ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రయత్నించాలంటున్నారు ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సోమశేఖర్ రావు. ఆయన సేవ్ ద లివర్ ఫౌండేషన్ ద్వారా హెపటైటిస్‌తో యుద్ధం చేస్తున్నారు.




## ఆయనేమంటున్నారంటే..

సేవ్ ది లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హెపటైటిస్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లను నిర్వహించాం. ఇందులో జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ఐజ మండలంలో హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా ఉన్నట్టు తేలింది. ఆర్‌ఎంపి డాక్టర్లు నీడిల్‌ని స్టెరిలైజ్ చేయకుండా అందరికీ ఒకే సూది వాడడమే ఇందుకు ప్రధాన కారణం. సురక్షితం కాని లైంగిక సంబంధాలు కూడా కారణమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ జబ్బుల పట్ల అందరం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్లు రావడానికి మద్యం తరువాత రెండో ముఖ్య కారణం హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు. పరీక్షలు చేస్తే తప్ప ఇవి బయటపడవు. దురదృష్టవశాత్తు డాక్టర్లు, హెల్త్‌కేర్ కమ్యూనిటీలో కూడా చాలామందికి హెపటైటిస్ గురించిన అవగాహన లేదు. హెపటైటిస్‌కి పరీక్షలు చేయించడం లేదు. గ్యాస్ట్రోఎంటరాలజిస్టుకు రిఫర్ కూడా చేయట్లేదు. ముందుగా వీళ్లకు అవగాహన పెరిగితే పబ్లిక్‌లో అవగాహన తీసుకురాగలుగుతారు. ఇప్పుడున్న మందులతో హెపటైటిస్ సిని పూర్తిగా నయం చేయవచ్చు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా హెపటైటిస్ బిని నివారించవచ్చు.

ఇండియాలో 2 నుంచి 3 శాతం మందిలో హెపటైటిస్ బి, 1 శాతం మందిలో హెపటైటిస్ సి కనిపిస్తున్నాయి. మన తెలంగాణా రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండలంలో, ఖమ్మం, వైరా మధ్య ఉన్న గ్రామాల్లో హెపటైటిస్ వ్యాధి ఎక్కువగా ఉన్నట్టు సర్వేల్లో తేలింది. ఇక్కడ 2.5 నుంచి 3 శాతం వరకు హెపటైటిస్ సి, 10 నుంచి 14 శాతం మందిలో హెపటైటిస్ సి ఉన్నాయి.

### నిశ్శబ్ద జబ్బు

హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు నిశ్శబ్దంగా లివర్‌ని కబళిస్తాయి. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ వచ్చిన 10 నుంచి 15 ఏళ్ల తర్వాత కొందరిలో వాంతిలో రక్తం పడడం, మలం నలుపు రంగులో రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అప్పటికే లివర్ సిర్రోసిస్ అయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే ముందుగా గుర్తించడానికి హెపటైటిస్ బికి హెచ్‌బిఎస్ యాంటిజెన్ టెస్టు, హెపటైటిస్ సికి యాంటి హెచ్‌సీవీ టెస్టు అందరూ చేయించుకోవాలి. వైరస్ యాక్టివ్‌గా ఉండి, లివర్‌ని డ్యామేజ్ చేస్తుందా లేదా తెలుసుకోవడానికి లివర్ ఫంక్షన్ టెస్టు, హెపటైటిస్ బి వైరస్ (హెచ్‌బివి) డిఎన్‌ఎ టెస్టు ఉపయోగపడతాయి. వైరస్ యాక్టివ్‌గా లేకుంటే ప్రతి 6 నెలల నుంచి ఏడాదికి లివర్ ఫంక్షన్ టెస్టు చేయించుకోవాలి. రెగ్యులర్ ఫాలోఅప్‌లో ఉండాలి. వైరస్ యాక్టివ్‌గా ఉంటే సిర్రోసిస్‌కి దారితీయకుండా, క్యాన్సర్ కాకుండా మందులు ఉన్నాయి. హెపటైటిస్ సికి 3 నెలల పాటు, హెపటైటిస్ బికి 5 నుంచి 10 ఏళ్లవరకు మందులు వాడాల్సి ఉంటుంది. హెపటైటిస్ బికి నెలకు వెయ్యి రూపాయలకు మించి కాదు. హెపటైటిస్ సికి 3 నెలలు చికిత్స చాలు. రోజుకు ఒక టాబ్లెట్ వేసుకుంటే చాలు ఇది 99 శాతం నయం అవుతుంది. .

### ఎలా వస్తుంది?

హెపటైటిస్ బి, సి వైరస్‌లు ముఖ్యంగా రక్తం ద్వారా వ్యాపిస్తాయి. కలుషిత సిరంజిలు, నీడిల్స్ వాడడం, ఒకరికి వాడిన నీడిల్స్ మరొకరికి వాడితే, లైంగిక సంబంధాల వల్ల, తల్లి నుంచి బిడ్డకు, సర్జరీ చేయడానికి వాడే పరికరాలు సరిగ్గా స్టెరిలైజ్ చేయకపోవడం వంటి వాటి కారణంగానూ వస్తుంది.

### నివారించేద్దాం..

–సర్జరీ చేయడానికి ముందు, ఇతర వైద్య ప్రక్రియలు చేయడానికి ముందు, డయాలిసిస్‌కు ముందు హెపటైటిస్ బి, సి పరీక్షలు చేయించాలి. కొన్ని హాస్పిటల్స్‌లో హెపటైటిస్ ఉన్నవాళ్లకు సెపరేట్ డయాలసిస్ మెషీన్లను వాడుతారు. ఇది అన్ని చోట్ల పాటించాలి.

–గుర్తింపు లేని బ్లడ్ బ్యాంకుల నుంచి రక్తాన్ని తీసుకోవడం గానీ, ఇవ్వడం గానీ చేయొద్దు.

–హెపటైటిస్ బికి వ్యాక్సిన్ ఉంది. 3 డోస్‌లు తీసుకుంటే చాలు. యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా 2011 నుంచి అప్పుడే పుట్టిన పిల్లలకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇస్తున్నారు. అంతకుముందు పుట్టిన వాళ్లు అంటే 15 ఏళ్లు దాటిన వాళ్లందరూ 60 ఏళ్ల వయసువాళ్ల వరకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయించుకోవాలి.

హెపటైటిస్ బి, సి టెస్టులు చేయించుకోవాలి.

–ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీల్లో అవగాహన పెంచాలి. వాళ్లు పబ్లిక్‌ని ఎడ్యుకేట్ చేస్తారు. –లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకుంటే లక్షల్లో ఖర్చవుతుంది. హెపటైటిస్ బి,సిలకు ట్రీట్మెంట్ తీసుకుంటే వేలల్లో మాత్రమే ఖర్చవుతుంది. కాబట్టి ఇన్‌ఫెక్షన్ స్థాయిలోనే వీటిని నివారించాలి.

–దారిద్ర్యరేఖ దిగువన ఉన్నవాళ్ల కోసం ప్రభుత్వం పూనుకోవాలి. ఆరోగ్యశ్రీలో హెపటైటిస్ చికిత్సను కూడా చేర్చితే ఎక్కువమంది లబ్ధి పొందగలుగుతారు. జిల్లా స్థాయిలో హెపటైటిస్ పరీక్షలు, ట్రీట్‌మెంట్ అందుబాటులో ఉండాలి. హెచ్‌ఐవి లాగా భారీ ఎత్తున అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

హెపటైటిస్ సి వచ్చిన వాళ్లలో 20 శాతం మందికి లివర్ సిర్రోసిస్ వస్తుంది. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు. హెపటైటిస్ బి వచ్చినవాళ్లలో 70 నుంచి 80 శాతం మందిలో లివర్ సిర్రోసిస్ రావొచ్చు. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు.

### సేవ్ ది లివర్ ఫౌండేషన్

2017 జనవరి నెలలో హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్ల నివారణే లక్ష్యంగా ఈ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని 100 ప్రాంతాల్లో స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్ చేశాం. 30 వేల మందికి స్క్రీనింగ్ నిర్వహించాం. స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుని అవగాహన కలిగించాం. ఐజాలో 300 మంది పాజిటివ్ ఉంటే 20 మందే ట్రీట్‌మెంట్ ఖర్చు భరించగలిగేలా ఉన్నారు.



## నోటి శుభ్రత మాట దేవుడెరుగు బీపీ ఉన్న వారికి మరీ ఇబ్బందులు వ్యాయామం చేసినా ఎటువంటి ప్రయోజనం ఉండదు

**మీకు మౌత్‌వాష్ వాడే అలవాటుందా... అయితే ఇది తప్పక చదవండి!**

ఉదయాన్నే బ్రష్ చేసిన తర్వాత కొందరికి మౌత్‌వాష్ పుక్కిళ్లించడం అలవాటు. నోటి నుంచి దుర్వాసన రాకుండా, ఫ్రెష్‌గా ఉండేందుకు మౌత్ వాష్ వాడుతుంటారు. ఈ అలవాటు మీకూ ఉందా? అయితే తప్పకుండా ఈ కథనం చదవండి. ఎందుకంటే దీనివల్ల ప్రమాదం ఉందంటున్నారు ప్లేమౌత్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. ముఖ్యంగా మీరు రోజూ చేసే వ్యాయామం వల్ల పొందే ప్రయోజనం పొందలేకపోగా, మరిన్ని సమస్యలు కొనితెచ్చుకున్నట్టు

ఇలా

అవుతుందని చెబుతున్నారు.

వివరాల్లోకి వెళితే...

సాధారణంగా వ్యాయామం చేసిన వెంటనే రక్తపోటు కొంచెం పెరిగి ఆ తర్వాత తగ్గుతూ వస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు నైట్రిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగి రక్త నాళాలు వ్యాకోచం చెంది శరీరంలోని అవయవాలకు, కండరాలకు తగినంత ఆక్సిజన్ అందడం వల్ల రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతారు. వాసోడైలేషన్ అని పిలిచే ఈ ప్రక్రియ వ్యాయామం చేసేటప్పుడు మాత్రమే జరుగుతుందన్నది ఇప్పటివరకు ఉన్న అభిప్రాయం. కానీ ఆ తర్వాత కూడా చాలా సమయం ఇది కొనసాగడం శాస్త్రవేత్తలను ఆశ్చర్య పరిచింది. దీంతో ఆసక్తి కొలది వారు జరిపిన పరిశోధనల్లో నోటిలోని ఓ బ్యాక్టీరియా నైట్రేట్లతో జరుపుతున్న రసాయన చర్య ఇందుకు కారణమని స్పష్టమైంది. నైట్రిక్ ఆక్సైడ్ క్షీణించే క్రమంలో నైట్రేట్లు ఏర్పడుతుంటాయి. నోటిలోని కొన్ని రకాల బ్యాక్టీరియా ఈ నైట్రేట్లను కాస్త నైట్రైట్లుగా మార్చి మళ్లీ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి అయ్యేందుకు దోహదపడుతుంది. మౌత్‌వాష్ వాడడం వల్ల ఈ బ్యాక్టీరియా నశించిపోతోంది. దీంతో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిలో తగ్గుదల నమోదవుతోంది. ఇదే వాసోడైలేషన్ ప్రక్రియ కొనసాగడానికి కారణమని తేల్చారు.



## యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి – ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్ గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.



## ఛాతీమంటకు ఆహార ఔషధం!

ఆహారమే ఔషధం! విచిత్రంగా అనిపించినా– కొన్ని సమస్యలకు మందుల కన్నా మనం తినే తిండే బాగా పనిచేస్తుంది. అధ్యయనాలు సైతం ఈ విషయాన్ని నొక్కిచెబుతున్నాయి. ముఖ్యంగా అసిడిటీ, గుండెల్లో మంటకు కూరగాయలు, పండ్లు అధికంగా గల ఆహారం తీసుకోవటం ఎంతగానో తోడ్పడుతున్నట్టు, ఇది మందుల మాదిరిగానే సమర్థవంతంగా పనిచేస్తున్నట్టు తేలటమే దీనికి నిదర్శనం. తిన్న ఆహారం జీర్ణం కావటానికి మన జీర్ణాశయం ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంటుంది. అయితే ఈ ఆమ్లం కొందరిలో జీర్ణాశయాన్ని దాటుకొని పైకి గొంతులోకి ఎగదన్నుకొని (రిఫ్లక్స్) వస్తుంటుంది. దీంతో ఛాతీలో మంట, గొంతు నొప్పి, గొంతు బొంగురుపోవటం, విడవకుండా దగ్గు, ముద్ద మింగటంలో ఇబ్బంది, గొంతులో ఏదో తట్టుకున్నట్టు అనిపించటం వంటివి వేధిస్తుంటాయి. రిఫ్లక్స్ సమస్యకు డాక్టర్లు చాలావరకు ఓమిప్రాజోల్ వంటి మందులు ఇస్తుంటారు. కానీ వీటిని దీర్ఘకాలం వాడితే ఎముకలు పెళుసుబారటం వంటి సమస్యల ముప్పు పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఎగదన్నుకొచ్చే ఆమ్లానికి ఆహారంతోనే కళ్లెం వేయటంపై పరిశోధకులు దృష్టి సారించారు. కొందరికి కూరగాయలు, పండ్లు, పప్పులు, పొట్టుతీయని ధాన్యాలు, గింజపప్పులు (నట్స్) ఎక్కువగానూ మాంసం, పాల ఉత్పత్తులు పరిమితంగానూ తీసుకోవాలని సూచించారు. అలాగే ఆమ్లం ఎగదన్నుకు రావటాన్ని ప్రేరేపించే మద్యం, కాఫీ, టీ, చాక్లెట్, కూల్‌డ్రింకులు, వేపుళ్లు, మసాలాలు, కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలనీ చెప్పారు. ఇక మరికొందరికి ఆహార నియమాలేవీ లేకుండా మందులు మాత్రమే ఇచ్చి.. ఆరు వారాల తర్వాత ఫలితాలు బేరీజు వేశారు. మందులు వేసుకున్నవారిలో 54% మందిలో ఛాతీలో మంట వంటి లక్షణాలు తగ్గుముఖం పడితే.. కేవలం ఆహార నియమాలు పాటించినవారిలో 63% మందిలో ఇలాంటి లక్షణాలు తగ్గుముఖం పట్టటం విశేషం. అంటే మందుల కన్నా ఆహారమే మరింత బాగా పనిచేసిందన్నమాట. దీంతో మరో ప్రయోజనం ఏంటంటే బరువు కూడా సగటున 4 కిలోల వరకు తగ్గటం! అందువల్ల ఛాతీలోమంటకు ఇలాంటి ఆహార పద్ధతి సమర్థవంతమైన, చవకైన మార్గం కాగలదని నిపుణులు సూచిస్తున్నారు.

# తగ్గేదిలే అంటున్న బంగారం ధరలు.. తులం ఎంతో తెలుసా?



బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్ల.. మన దేశంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటాము. పెళ్లిళ్లు, శుభ కార్యలయాలకు బంగారానికి డిమాండ్ మరింతగా పెరుగుతుంది. ధరలు తగ్గినా, పెరిగిన బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. తాజాగా ఫిబ్రవరి 14న బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. తులం బంగారం ధర రూ.87,060 ఉంది.ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా ఉండవచ్చు. మీరు బంగారం కొనుగోలు చేసే ముందు ఒక సారి ధరలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.

దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల వివరాలు:

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,060 వద్ద ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,060 వద్ద ఉంది.

ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,960 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,210 వద్ద ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,060 వద్ద ఉంది.విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,060 వద్ద ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,060 వద్ద ఉంది.

కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,060 వద్ద ఉంది.కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,060 వద్ద ఉంది.

## వ్యాపారం

# వాటర్ బాటిళ్లతో కోట్ల ఆదాయం.. ఐఆర్‌సీటీసీకి కలిసొచ్చిన కొత్త బిజినెస్



ప్రయాణికుల దాహం తీర్చేందుకు భారత రైల్వే తీసుకున్న ఓ నిర్ణయం వారికి లాభాల పంట పండుతోంది. గడిచిన కొన్ని సంవత్సరాలుగా వాటర్ బాటిళ్ల బిజినెస్ లో ఐఆర్‌సీటీసీ కోట్లు గడిస్తోంది. వీరి ఆదాయపు లెక్కలు చూస్తే మీరు కూడా ముక్కున వేలేసుకుంటారు..

ప్రయాణికుల సౌకర్యార్థం ఐఆర్‌సీటీసీ రైల్ నీర్ పేరుతో సొంత బ్రాండ్ ను ప్రారంభించింది. రైలు ప్రయాణికులకు స్వచ్ఛమైన నీటిని అందించడమే లక్ష్యంగా మొదలైన ఈ బిజినెస్ దినదినాభివృద్ధి చెందుతోంది. చూస్తుండగానే ఈ సంస్థకు కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిపెడుతోంది. ప్రయాణికులకు లీటర్ వాటర్ బాటిల్ ను రూ.15కే అందుబాటులో ఉంచింది. రైల్ నీర్ పేరుతో వీటి అమ్మకాలు చేపట్టింది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్(ఐఆర్‌సీటీసీ) కి ప్రస్తుతం ఇదో మంచి ఆదాయ వనరుగా మారింది. దీని ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తోంది. రోజుకు 14 లక్షల రైల్ నీర్ బాటిళ్లను ఉత్పత్తి చేస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు రూప 39.5 కోట్ల విలువైన బాటిళ్లను ఉత్పత్తి చేసింది. అంటే ప్రతిరోజూ దాదాపు 10. 82 లక్షల యూనిట్ల వాటర్ బాటిళ్లను అమ్ముతోంది. గత ఆర్థిక సంవత్సరంలో కేవలం వాటర్ బాటిళ్లను మాత్రమే అమ్మి రూ.29.22 కోట్లను ఆర్జించి రికార్డు క్రియేట్ చేసింది.

ఐఆర్ సీటీసీకి మొత్తం 16 ప్లాంట్లు ఉన్నాయి. వాటిలో 4 ప్లాంట్లను సొంతంగా నిర్వహిస్తోంది. 12 ప్లాంట్లను పీపీపీ మోడల్ లో నిర్వహిస్తున్నారు. ఈ ప్లాంట్లు నంగ్లోయి, దానాపూర్, పాలూర్, అంబర్నాథ్, అమేథి, పర్సాల, బిలాస్పూర్, సనంద్, హాపూర్, మందిదీప్, నాగ్పూర్, జాగిరోడ్, మనేర్, సంక్రైల వంటి ప్రాంతాల్లో ఉన్నాయి. వీటిలో అమేథి, పర్సాల, నాగ్‌పూర్, సనంద్, హాపూర్, మందిదీప్, జాగిరోడ్, మనేర్ మరియు సంక్రైల్ ప్లాంట్లు పీపీపీ మోడల్ కింద నిర్వహించబడుతున్నాయి.

తాజా నివేదికల ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీ మొత్తం 395 మిలియన్ బాటిళ్ల నీటిని ఉత్పత్తి చేసింది. గత ఏడు సంవత్సరాలలో వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేసింది. 2003లో రైలు ప్రయాణీకుల కోసం బ్రాండెడ్ ప్యాకేజ్డ్ తాగునీటిని అందించేందుకు రైల్ నీర్ ను ప్రారంభించింది. రైల్ నీర్‌ను అత్యాధునిక ప్లాంట్‌లో ప్రాసెస్ చేస్తారు. ఇది పూర్తిగా ఆటోమేటెడ్ ప్లాంట్, ఇక్కడ ఏ దశలోనూ నీటిని చేతులు తాకవు. ఉత్పత్తి సమయంలో అధిక నాణ్యతను నిర్ధారించడానికి మొత్తం ప్రక్రియ ఐఆర్‌సీటీసీ నియంత్రణ, పర్యవేక్షణలో ఉంటుంది.

## క్రీడలు

# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు పాక్ జట్టుకు బిగ్ షాక్.. ఊహించని ట్విస్ట్ ఇచ్చిన ఐసీసీ



ముక్కోణపు సిరీస్‌లో దక్షిణాఫ్రికాను ఓడించడం ద్వారా పాకిస్తాన్ జట్టు ఫైనల్స్‌కు అర్హత సాధించింది. కానీ, ఈ మ్యాచ్‌లో పాక్ జట్టు ముగ్గురు ఆటగాళ్ళు తమ పరిమితులను దాటారు. షాహీన్ అఫ్రిది, సౌద్ షకీల్, కమ్రాన్ గులాం లపై ఐసీసీ భారీ జరిమానాలు విధించింది.చీవఫ్మ ముశ్రీఖఅస జం ్రాఖఎఅర్ఖఅ, ఖీఅఅఖశ్రీ%: పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రిదికి ఐసీసీ భారీ జరిమానా విధించింది. కరాచీలో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే మ్యాచ్‌లో ముగ్గురు పాకిస్తాన్ ఆటగాళ్లు దక్షిణాఫ్రికా ఆటగాళ్లతో దురుసుగా ప్రవర్తించారు. దీంతో ఐసీసీ రంగంలోకి దిగి, చర్యలు తీసుకుంది. షహీన్ అఫ్రిదితో పాటు, సౌద్ షకీల్, కమ్రాన్ గులాంలకు కూడా ఐసీసీ జరిమానా విధించింది. దక్షిణాఫ్రికా యువ బ్యాట్స్‌మన్ మాథ్యూ బ్రీట్జ్‌కేతో షాహీన్ అఫ్రిది గొడవకు దిగాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా ఔట్ అయిన తర్వాత కమ్రాన్ గులాం, సౌద్ షకీల్ దూకుడుగా సంబరాలు చేసుకున్నారు.దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 28వ ఓవర్‌లో అఫ్రిది, మాథ్యూ బ్రీట్జ్‌కే మధ్య గొడవ జరిగింది. షాహీన్ వేసిన ఐదవ బంతికి, మాథ్యూ బ్రీట్జ్కే మిడ్-ఆన్ ప్రాంతంలో షాట్ కొట్టాడు. ఆ తర్వాత అఫ్రిది అతనితో ఏదో అన్నాడు. మాథ్యూ ఒకటి లేదా రెండుసార్లు పిచ్ వైపు పరిగెత్తడం షాహీన్ కు బాధ కలిగించింది. దీనిపై అఫ్రిది తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఏదో చెప్పి అతని వైపు చూశాడు. దానికి మాథ్యూ బదులిచ్చాడు. ఆ తర్వాతి బంతికి మాథ్యూ ఒక పరుగు తీసుకుని పరిగెడుతున్నప్పుడు, ఆఫ్రిది అతని అడ్డుగా వచ్చాడు. ఈ విషయం ముదిరింది. అంపైర్లు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పరిస్థితిని శాంతింపజేయడానికి దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా, మహ్మద్ రిజ్వాన్ రంగంలోకి దిగారు.దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా రనౌట్ అయిన తర్వాత కమ్రాన్ గులాం, సౌద్ షకీల్ కూడా దూకుడుగా సంబరాలు చేసుకున్నారు. కమ్రాన్ గులాం వెళ్లి అరుస్తూ, రెచ్చగొట్టాడు. ఆ తర్వాత అతను మ్యాచ్ ఆడకపోయినా అతనిపై చర్యలు తీసుకున్నారు.

# ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్.. ఆ 2 జట్ల మధ్యే తొలి మ్యాచ్.. ఐపీఎల్ కొత్త సీజన్‌లో బీసీసీఐ కీలక మార్పులు?



ఐపీఎల్ 2025 షెడ్యూల్‌కు సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వచ్చింది. నివేదిక ప్రకారం, ఈ టోర్నమెంట్ మార్చి 22న ప్రారంభం కావచ్చు. ఇది కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతుంది. పూర్తి షెడ్యూల్‌ను బోర్డు ఒకటి లేదా రెండు రోజుల్లో విడుదల చేయవచ్చు అని తెలుస్తోంది.ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభం కానుంది. ప్రారంభ మ్యాచ్ వేదిక గురించి బీసీసీఐ ఇప్పటికే సమాచారం ఇచ్చింది. కానీ, తేదీ, జట్ల గురించి ఏం చెప్పలేదు. కానీ, తాజాగా ఓ విషయం బయటకు వచ్చింది. నివేదిక ప్రకారం, ఐపీఎల్ 2025 మొదటి మ్యాచ్ మార్చి 22, శనివారం నాడు జరుగుతుంది. ఇది డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ప్రారంభమవుతుంది. లీగ్ ఓపెనర్ మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ సొంత మైదానంలో, అంటే కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతుంది. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, =జదీ% మధ్య పోరు జరిగిన మరుసటి రోజే, గత సీజన్ ఫైనలిస్ట్ సన్‌రైజర్స్ హైదరాబాద్ 18వ సీజన్‌లో తన మొదటి మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 23 ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ హోమ్ గ్రౌండ్, ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో మధ్యాహ్నం 3.30 గంటలకు జరుగుతుంది. ఈ రోజు రెండు మ్యాచ్‌లు ఉండవచ్చు. టోర్నమెంట్ మ్యాచ్‌ల తేదీలను బీసీసీఐ ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. అయితే, కొన్ని ముఖ్యమైన మ్యాచ్‌ల తేదీల గురించి ఆయా జట్లకు అనధికారికంగా తెలియజేసింది.జనవరి 12న ముంబైలో జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో, మార్చి 23న ఐపీఎల్ ప్రారంభం కావచ్చని బీసీసీఐ ఉపాధ్యక్షుడు సూచనప్రాయంగా తెలిపారు. కానీ, క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, ఇప్పుడు బోర్డు దానిలో కొన్ని మార్పులు చేసింది. ఈ నివేదికను నమ్ముకుంటే, టోర్నమెంట్ పూర్తి షెడ్యూల్ రాబోయే 1 నుంచి 2 రోజుల్లో విడుదల కావొచ్చు. ఐపీఎల్ కొత్త సీజన్‌లో ఫైనల్‌తో సహా మొత్తం 74 మ్యాచ్‌లు జరుగుతాయని తెలిసిందే. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మొదటి మ్యాచ్‌తో పాటు, %ఖూా% 2025 ఫైనల్ కూడా మే 25న జరుగుతుంది. సమాచారం ప్రకారం, హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో రెండు ప్లే-ఆఫ్ మ్యాచ్‌లు జరుగుతాయి.12 వేదికలలో మ్యాచ్‌లు.. బీసీసీఐ వేదికలో కూడా కొన్ని మార్పులు చేసింది. ఈసారి ఐపీఎల్ మ్యాచ్‌లు 10 చోట్ల కాకుండా 12 చోట్ల జరుగుతాయి. కొత్త సీజన్‌లో 2 వేదికలు జోడించారు.

# తపస్సు చేయడం వల్ల కలిగే ఫలితమేంటి?



పూర్వకాలంలో ఋషులు ఎక్కువకాలం ధ్యానంలోనే గడిపేవారు. అంటే తపస్సు చేస్తుండేవారు. ప్రపంచంతో ఎటువంటి సంబంధం లేకుండా ప్రశాంత వాతావరణంలో కూర్చొని, దేవుడి నామాన్ని స్మరిస్తూ నిరంతర ధ్యానంలోనే వుండేవారు. ఇంతకీ ఈ తపస్సు వల్ల కలిగే లాభం ఏంటి? అని ప్రతిఒక్కరికి సందేహం రాక తప్పదు. ఏదో ఓ మంత్రాన్ని ఉపాసిస్తూ, నిరంతర ధ్యానంలో వుండడమే తపస్సు అనుకోవడం చాలా పొరపాటు. తపస్సు అంటే 'తపన'. ఒక కార్యసాధన కోసం అనుక్షణం తపించడమే 'తపస్సు. అలా తపించడం వల్ల కచ్చితంగా ప్రయోజనం వుంటుంది. ఎందుకంటే.. మనస్సంకల్పానికి ఉన్న శక్తి, బలము ఈ సృష్టిలోనికి లేదు. ఇందుకు ఉదాహరణగా.. ఓ ఆయుధాన్ని చాలాకాలం వాడకుండా ఓ మూల పడేస్తే, అది తుప్పుపట్టి పనికిరాకుండా పోతుంది.

కానీ దాన్ని నిరంతరం వాడుతూంటే పదునుదేలి.. దాని పనితనాన్ని చూపిస్తుంది. అలాగే మనస్సు కూడా. అయితే., ఇక్కడ అందరికి మరో సందేహం రావచ్చు. 'మనస్సు నిరంతరం ఏదో ఒక విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటుంది కదా! మరి తపస్సు ఎలా అవుతుంది' అని ప్రశ్న మదిలో కచ్చితంగా పుట్టుకొస్తుంది. అప్పుడు ఓ విషయాన్ని గ్రహించాల్సి వుంటుంది. ఆలోచించడం వేరు, ఆరాటపడడం వేరు. ఏదో ఒక విషయం గురించి ఆలోచించడాన్ని.., ఆరాటపడడం అనరు.

చంచలమైన మనస్సును నియంత్రించి, ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని దానికి నిర్దేశించి., ఆ దిశగా మనసును మళ్ళించడానికి పడే ఆరాటాన్నే.. 'తపస్సు' అంటారు. అది మంచి అయితే మంచి ఫలితాన్ని.., చెడు అయితే చెడు ఫలితాన్ని తప్పకుండా ఇస్తుంది. అందుచేతనే తపస్సు చేసే సాధకుడు మంచినే ఆశించి., విశ్వశాంతిని కాంక్షిస్తూ తపస్సు చేయాలి. అదే నిజమైన తపస్సు. ఇందుకు ప్రకృతి పరమైన ఆధారం కూడా వుంది. అదే.. సృష్టిలో అందమైన కీటకం 'సీతాకోకచిలుక'.

**తపస్సుకు ప్రకృతి పరమైన ఆధారం :**

సాధారణంగా ఒక ప్రాణి నుంచి అదే విధమైన ప్రాణి పుడుతుంది. కానీ.. సీతాకోకచిలుక పెట్టే గ్రుడ్ల నుంచి సీతాకోకచిలుకలు రాకపోగా గొంగళిపురుగులు వస్తాయి. అవి చూడడానికి చాలా అసహ్యంగా ఉంటాయి. ఆ దశలో అది రాళ్ళలో, రప్పల్లో, తిరుగుతూ... ఆకులు తింటూ కాలం గడుపుతుది. కొంత కాలం గడిచాక తన జీవితం మీద రోత కలిగి... ఆహార, విహారాలు త్యజించి, ఎవ్వరికీ కనిపించని ప్రదేశనికి వెళ్లిపోయి., తన చుట్టూ ఓ గూడు నిర్మించుకుని, తపస్సమాధి స్థితిలోకి వెళ్లిపోతుంది. అలా కొంతకాలం గడిచాక, దాని తపస్సు ఫలించాక అది తన గూడు చీల్చుకుని బయటకు వస్తుంది. అప్పుడది గొంగళిపురుగులా కాకుండా అందమైన సీతాకోకచిలుకలా వస్తుంది. ఆకులు, అలములు తినకుండా. పూవుల్లో ఉండే మకరందాన్నే తాగుతుంది. ప్రకృతి ధర్మానికి కట్టుబడి గ్రుడ్లు పెట్టిన మరుక్షణం ఈ సంసార జగత్తులో చిక్కుకోక మరణిస్తుంది. అదీ తపస్సు ఇచ్చే ప్రతిఫలం. అలాగే తపస్సిద్ధి పొందిన మానవుడు ఈ సంసార లంపటంలో చిక్కుకోకుండా భగవన్నామామృత పానంతో తరిస్తాడు

# గుడిలో ప్రదక్షిణలు ఎందుకు చేస్తారు?




గుడికి వెళ్లిన ప్రతివారూ ప్రదక్షిణలు చేస్తారు. ప్రదక్షిణలు రెండు రకాలుగా చేస్తాం – ఒకటి ఆత్మ ప్రదక్షిణ అయితే, మరొకటి గర్భగుడి లేదా విగ్రహం చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణ చేస్తాం. అయితే చాలామందికి ఇది ఒక జవాబు దొరకని అంతుచిక్కని ప్రశ్నగా మారవచ్చు. గుడిలో వున్న దేవుడికి నమస్కారం పెడుతూ మనస్సులో మనం ఏదైనా కోరిక కోరుకుంటాం. ఆయనకు నైవేద్యం కింద కొబ్బరికాయలు లేదా పువ్వులను సమర్పిస్తాం. అయితే దేవుడితో నేరుగా సంబంధం లేని మనకు ఈ ప్రదక్షిణలు చేయావలసిన ఏముందని కొంతమందికి సందేహం కలగవచ్చు. దీనికి జవాబుగా పండితులు ఈ విధంగా విశ్లేషిస్తారు. "మనకు కనిపించే సృష్టికి ఆతిథ్యమిస్తున్న భూమి తన చుట్టూ తాను ప్రదక్షిణలు చేస్తూ వుంటుంది. భూమి ఈ విధంగా ప్రదక్షిణలు చేయడం వల్ల తనకు శక్తి వస్తుందా లేక తన శక్తిని నిలబెట్టుకోవడం కోసం ప్రదక్షిణలు చేస్తోందా..? అనే విషయం పక్కన బెడితే, భూమి ప్రదక్షిణ చేయకుండా వుంటే మరుక్షణమే ఏమైనా జరగవచ్చు. సృష్టి మొత్తం నాశనం కావచ్చు. అదేవిధంగా సూర్యుని చుట్టూ భూమి ప్రదక్షిణం చేస్తోంది. ఫలితంగా జీవరాశి మనుగడకు సూర్యునినుంచి శక్తిని పొందుతోంది. ఈ విధంగా భూమి ఆత్మప్రదక్షిణలు చేస్తూ, సూర్యుని చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. అలాగే భక్తులు కూడా ఆత్మప్రదక్షిణలు చేయటం, విగ్రహం చుట్టూ తిరగడం పైన చెప్పిన విషయాలే సూచికగా వుంటాయి. ఇలా భ్రమణం చేయడం వల్ల దేవును నుంచి అతీతమైన జ్ఞానశక్తిని పొందడమే గాక, మనస్సుకు – శరీరానికి కూడా మేలు చేస్తుంది. దీనిని గుర్తించబట్టే కొన్ని తరాల నుండి కేవలం హిందువులు మాత్రమే ఇలా ప్రదక్షిణలు చేసే ఆచారాన్ని పాటిస్తూ వచ్చారు.

**ఎన్నిసార్లు చేయాలి?**

ప్రదక్షిణలు ఎన్నిసార్లు చేయాలనే విషయంపై ఇంతవరకు ఎవ్వరూ ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు, చేయలేదు కూడా. కొందరు మూడుసార్లు చేయాలని చెబితే, మరికొందరేమో అయిదు లేదా పదకొండు సార్లు చేయాలని సూచిస్తారు. ఇక్కడ ఒక విషయాన్ని గమనిస్తే.. ఎన్ని ప్రదక్షిణలైనా కానీ అవి బేసిసంఖ్యలో మాత్రమే వుంటాయి. అంటే 3, 5, 11, ఇలా అన్నమాట! ఇలా ఎందుకు నిర్ణయించారనేది ఇంతవరకు జవాబు దొరకని ప్రశ్న! ఏ దేవుడి గుడికెళ్లే, ఆ గుడికి సంబంధించిన స్తోత్రం పఠిస్తూ ప్రదక్షిణలు చేయాలి. మనస్సు కేంద్రీకరించి ప్రదక్షిణ చేయడం చాలా ముఖ్యం! అలాగే స్తోత్రం మొత్తం తెలియాల్సిన అవసరం కూడా లేదు.

# త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?



పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట.త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనేటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?

%పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట. నల్లమల అటవీ ప్రాంతంలో ప్రకృతి అందాల నడుమ ఈ ఆలయం కొలువుతీరి ఉంటుంది. సుదూర ప్రాంతాల నుంచి ఈ ఆలయానికి భారీగా తరలివస్తుంటారు. ఈ ఆలయానికి ఆ ప్రాంతంలో ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా రాకపోతే ఆలయ ప్రాంగణంలో ఉండే తేనెటీగలు కుట్టి తరిమేస్తాయని భక్తులు ఇక్కడ ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో మార్లు అక్కడ జరిగిందట. అందుకే భక్తులు ఈ ఆలయానికి వచ్చేటప్పుడు ఎంతో నిష్టగా, త్రికరణ శుద్ధిగా వచ్చి ఆ ఆలయాన్ని దర్శించుకుంటారు. ఇంతకు ఆ ఆలయం ఏంటో%ొ%. ఆ ఆలయంలో కొలువుతీరిన దేవుడు ఎవరో తెలుసుకోవాలంటే%ొ% ఈ కథనం చదివేయండి..!

ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం ప్రకృతి అందాలకు పెట్టింది పేరు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే ఈ ఆలయానికి భక్తులు ప్రతి శనివారం భారీగా తరలి వస్తారు. ప్రకాశం జిల్లా నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా ఈ ఆలయానికి వస్తుంటారు. ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండం ఈ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

ఇక్కడ కొలువైన దేవుడిని సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారమని భక్తులు భావిస్తారు. శ్రీమహావిష్ణు రూపం ఇక్కడ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి రూపంలో వెలసినట్లుగా ప్రజలు ప్రగాఢంగా నమ్ముతారు. స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతి శనివారం భక్తులు భారీగా వస్తుంటారు. కానీ ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా లేకపోతే ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంతాలలో ఉన్న తేనెటీగలు వారిని కుట్టి ఆలయ ఆవరణలో నుంచి తరిమేస్తాయని ఇక్కడికి వచ్చే భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో సార్లు నిరూపితమైందని ఇక్కడికి వచ్చే భక్తులు చెబుతారు. తేనెటీగలు ముక్కుమ్మడిగా దాడి చేసేటప్పుడు గోవింద గోవింద అంటూ నామస్కరణ చేస్తే ఆ తేనెటీగలు కుట్టవని భక్తులు నమ్ముతారు. అలాగే తేనెటీగలు కుట్టే సమయంలో ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండంలో దిగడం వల్ల కూడా తేనెటీగలు కుట్టవని భక్తులు చెబుతారు. ప్రతి వేసవికాలంలో ఇక్కడ శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. స్వామివారికి స్థానిక ప్రజాప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ముఖ్యంగా ఈ ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజలు జరుగుతాయి.ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ప్రతి శనివారం ఈ ఆలయం తెరచి ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఈ ఆలయం ఉండడంతో మిగతా రోజుల్లో భక్తులకు అధికారులు అనుమతి ఇవ్వరు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో వర్షాలు కురిసిన సమయంలో కూడా భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆలయ దర్శనానికి భక్తులకు అనుమతి ఉండదు. ఈ ఆలయానికి గిద్దలూరు నుంచి అంబవరం, వెలుపల్లి గ్రామాల మీదుగా జేపీ చెరువు గ్రామానికి చేరుకోవచ్చు. అంతేకాకుండా రాచర్ల మండలంలోని అన్నం పల్లె గ్రామం మీదుగా కూడా జేపీ చెరువు గ్రామానికి వెళ్ళవచ్చు. ప్రతి శనివారం భక్తులు ఆలయాన్ని దర్శించుకునేందుకు ఏపీఎస్ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులు కూడా నడుపుతుంది.




**మేషం**

విందులు, వినోదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**వృషభం**

తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**మిథునం**

రుణప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉండకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. స్త్రీలకు స్వల్ప అనారోగ్య బాధలు ఉంటాయి. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది.

**కర్కాటకం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంటుంది. వృధా ప్రయాణాలెక్కువ చేస్తారు. బంధు, మిత్రులతో కలహించుకోకుండా జాగ్రత్తగా ఉండటం మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో సహనంవహించక తప్పదు.

**సింహం**

నూతన వ్యక్తులను నమ్మి మోసపోరాదు. సంఘంలో అప్రతిష్ఠ రాకుండా జాగ్రత్తపడటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవడంతో ఇబ్బంది పడతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**కన్య**

స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో సమయస్ఫూర్తి అవసరం. నిరుత్సాహంగా కాలం గడుస్తుంది. అపకీర్తి వచ్చే అవకాశం ఉంటుంది. ఇతరులకు అపకారం కలిగించే పనులకు దూరంగా ఉండటం మంచిది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తే అనారోగ్య బాధలు ఉండవు.

**తుల**

ప్రయత్నం మేరకు స్వల్ప లాభం ఉంటుంది. వృథా ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. వ్యాపార రంగంలో లాభాలు ఉంటాయి. రుణప్రయత్నాలు చేయవలసి వస్తుంది. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది.

**వృశ్చికం**

వృత్తిరీత్యా అనుకూల స్థానచలనం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు.

**ధనుస్సు**

కుటుంబమంతా సంతోషంగా ఉంటారు. గతంలో వాయిదావేసిన పనులన్నీ పూర్తిచేసుకుంటారు. సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుంది. స్థిరనివాసం ఉంటుంది. వ్యవసాయ మూలకంగా లాభాలను పొందుతారు. ప్రయత్న కార్యాలన్నీ ఫలిస్తాయి. సూక్ష్మ విషయాలను గ్రహిస్తారు.

**మకరం**

కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళ ప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**కుంభం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**మీనం**

కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి.